విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 సంచిక :30 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ బుధవారం 24 జూన్ 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# ఉద్యోగులపై వరాల జల్లు..

- భారీ పెట్టుబడులకు ఆమోదం...
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం
- కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు
- మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు



అమరావతి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

వివరాలు 2లో..

## విశాఖ ఫార్మా సిటీ అగ్ని ప్రమాద ఘటన పై సీఎం చంద్రబాబు విచారం

జిల్లా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి.

బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం.



**అమరావతి, జూన్ 23:** అనకాపల్లి జిల్లా పరవాడ లోని ఫార్మా సిటీ లోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతి పై సీఎం తన సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరు పై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపు లోకి తెచ్చాయాని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.



## రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

- రాజేంద్రప్రసాద్, మురళీమోహన్, రోహిత్‌కు అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి
- ప్రముఖ మలయాళ జర్నలిస్ట్ పి. నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.టీ. థామస్‌కు పద్మవిభూషణ్
- క్రికెటర్ రోహిత్ శర్మ, సీనియర్ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ , మాధవన్‌కు పద్మశ్రీ అవార్డులు

## ఉగ్రవాదం, సైబర్ ముప్పులపై ఉక్కుపాదం

- బ్రిక్స్ దేశాలకు ప్రధాని మోదీ కీలక సందేశం
- బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులతో సమావేశమైన ప్రధాని మోదీ
- ఉగ్రవాదం, సైబర్ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలని వ్యాఖ్యలు
- 2026లో బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది
- గతంలో 2012, 2016, 2021 లలో కూడా అధ్యక్షత వహించగా ఇది నాలుగోసారి.





## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

- క్వారీల్లో వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తామని యువగళం సమయంలో లోకేశ్ హామీ
- వడ్డెరలకు 33 శాతం కేటాయిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం
- తమది చేతల ప్రభుత్వం అన్న లోకేశ్

అమరావతి

వడ్డెర సామాజికవర్గానికి క్వారీల్లో 33 శాతం వాటా కేటాయించాలని యువగళం పాదయాత్ర సమయంలో నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డెరలకు 33 శాతం వాటా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ,

వివరాలు 2లో..




## సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

- సింధూ జలాల వివాదంపై పాక్‌కు భారత్ గట్టి కౌంటర్
- పీఓకేలో ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్
- పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని వ్యాఖ్య
- దోపిడీ, అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారన్న రణధీర్ జైస్వాల్

# లక్షల్లో ఫీజులు

- తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా పిల్లల చదువులు
- శాస్త్రీయ ప్రాతిపదిక లేకుండా ఏటా ఇష్టానుసారంగా ఫీజుల పెంపు
- తల్లిదండ్రులకు భారంగా మారుతున్న పిల్లల విద్య
- కొన్ని ప్రముఖ పాఠశాలల భారీ విరాళాల డిమాండ్




అమరావతి

ఈ రోజుల్లో పిల్లల చదువులు తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిపోయాయి. విద్యావ్యవస్థ క్రమంగా వ్యాపారీకరణ వైపు అడుగులు వేయడంతో, ఎల్‌కేజీ నుంచే ఫీజులు లక్షల రూపాయలు దాటుతున్నాయి. కేవలం ట్యూషన్ ఫీజులే కాకుండా డొనేషన్లు, ట్రాన్స్‌పోర్ట్, పుస్తకాలు , స్కూల్ యాక్టివిటీస్ పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. మధ్యతరగతి పేద కుటుంబాల ఆదాయం పెరగడం లేదు కానీ, విద్యా ఖర్చులు మాత్రం ప్రతి ఏటా రెట్టింపు అవుతున్నాయి. దీంతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆరాటంతో తల్లిదండ్రులు అప్పుల పాలు కావాల్సి వస్తోంది. తమ సొంత అవసరాలు, ఆరోగ్య ఖర్చులు, రిటైర్మెంట్ ప్లాన్స్‌ను సైతం త్యాగం చేస్తూ కేవలం ఫీజులు కట్టడానికే జీవితాంతం కష్టపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన వసతులు లేకపోవడం,

వివరాలు 2లో..

# ఉద్యోగులపై వరాల జల్లు..

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:
ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి): రూ.3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి.
కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి): రూ.2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్.
ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి): రూ.2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి.
ఇండియా (కాకినాడ): రూ.1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి.
ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి): రూ.1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి.
ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం): రూ.1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్.
వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతికి జవసత్వాలు**

ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది.
అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం.
ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం.
రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు.
పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు.
ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ.130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

**ఉద్యోగులకు శుభవార్త**



ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది.
షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

**పోర్టులు, పర్యాటకం, ఇతర నిర్ణయాలు**

పోర్టుల అభివృద్ధి: కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలకు అనుగుణంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కి.మీ. నుంచి 15 కి.మీ.కు, రామయ్యపట్నం పోర్టు పరిధిని 51 కి.మీ. నుంచి 15 కి.మీ.కు కుదిస్తూ నోటిఫికేషన్ల జారీకి ఆమోదం. రామయ్యపట్నం పోర్టును డీబీఎఫ్ఓటీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ఆపరేటర్ నియామకానికి ఆర్ఎఫ్‌పీ జారీకి అనుమతి.
**పర్యాటకం:** గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'హోమ్ స్టే', 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' ఏర్పాటును సులభతరం చేస్తూ పర్యాటక పాలసీకి సవరణలు. తిరుపతి మినహా రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బార్లు, రిటైల్ మద్యం దుకాణాల ఏర్పాటుకు నూతన విధానానికి ఆమోదం.
రవాణా శాఖ: ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న టూరిస్ట్ బస్సులను రాష్ట్రంలోకి ఆకర్షించేందుకు, ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాల త్రైమాసిక పన్నును ప్రతి సీటుకు రూ.4,000 నుంచి రూ.2,500కు తగ్గింపు.
ఆరోగ్యశ్రీ: నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు "బిల్ డిస్కౌంటింగ్ సిస్టమ్"కు ఆమోదం. దీనివల్ల ఆసుపత్రులు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకుల నుంచి తక్షణమే నిధులు పొందవచ్చు.
పరిపాలన: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం సహా 28 జిల్లాల కలెక్టరేట్లలో పాలనను బలోపేతం చేసేందుకు అదనపు పోస్టుల క్రమబద్ధీకరణకు ఆమోదం.
పునరుత్పాదక ఇంధనం: కడప జిల్లాలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీఎస్పీసీఎల్‌కు భూమి కేటాయింపు. యాగంటి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1500 మెగావాట్లకు పెంచేందుకు ఆమోదం.
ఈ మేరకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# బీజేపీ గూటికి వైసీపీ ఎంపీలు

**తిరుపతి :** మళ్లీ కూటమిలో చేరికలు మొదలయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు మళ్ళీ పార్లమెంటు ముంగిటకు రానుంది. ఏపీలో దాదాపు 80 అసెంబ్లీ సీట్లతో పాటు 13 పార్లమెంటు సీట్లు పెరగనున్నాయి. అదే జరిగితే అధికార కూటమికి అభ్యర్థులు అవసరం ఉంటారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోకపోవడంతో ఆ పార్టీ నేతలు జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలోనే జనసేన చేరికల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు బిజెపి సైతం ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. వైసీపీ ఎంపీలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు సమాచారం.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి లోక్సభలో నలుగురు ఎంపీలు, రాజ్యసభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. వారిపై బిజెపి గురి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. వారు సైతం అవసరాల కోసం బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లు టాక్ నడుస్తోంది. ముఖ్యంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి పేరు వినిపిస్తోంది. మద్యం కుంభకోణం కేసులో మిధున్ రెడ్డి నిందితుడిగా ఉన్నారు. ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. వైసీపీలో ఒక వెలుగు వెలిగారు ఈ ఇద్దరు తండ్రి కొడుకులు. కానీ ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అందుకే పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి బిజెపి వైపు చూస్తున్నట్లు మళ్లీ ప్రచారం మొదలైంది.మరోవైపు వివేకానంద రెడ్డి హత్య కేసులో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు అవినాష్ రెడ్డి. ఎంతకాలం జగన్మోహన్ రెడ్డి బిజెపితో ఉన్న స్నేహంతో అవినాష్ రెడ్డి బయటపడ్డారు. కానీ ఇప్పుడు వైసీపీ విషయంలో బిజెపి అభిప్రాయం మారింది. కోర్టు కూడా మళ్లీ విచారణ మొదలు పెట్టాలని సిబిఐ కు ఆదేశించే అవకాశం ఉంది. అదే జరిగితే అవినాష్ రెడ్డి అడ్డంగా బుక్ కావడం ఖాయం. అందుకే ఆయన సైతం బిజెపిని ఆశ్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి సైతం బిజెపికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. టీటీడీ లడ్డు కల్తీ కి సంబంధించి అభియోగాలు మోపుతూ విచారణ లోతుగా సాగింది. సుబ్బారెడ్డికి వ్యతిరేకంగా బలమైన ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.. అందుకే ఆయన సైతం బిజెపి వైపు వచ్చేందుకు మంతనాలు సాగిస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.అయితే ఈ ముగ్గురు జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులు. వారు పార్టీ మారుతారు అంటే అంత సులువు కాదు. పైగా వీరి అవసరం బిజెపికి ప్రస్తుతం లేదు. మీరు బిజెపిలో కేవలం ఇబ్బందులను దృష్ట్యా వెళ్తారే తప్ప.. వీరికంటూ వైసీపీపై ఎటువంటి అసంతృప్తి లేదు. పైగా టిడిపి నుంచి అనేక రకాల అభ్యంతరాలు ఉంటాయి. మీరు ఎట్టి పరిస్థితుల్లో బిజెపిలో చేరే అవకాశం లేనట్టు చాలామంది కొట్టి పారేస్తున్నారు.

సైకిల్ ఎక్కనున్న మహీధర్ రెడ్డి

ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఒకరు గుడ్ బై చెప్పనున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు దాదాపు సిద్ధపడ్డారు. గత కొంతకాలంగా జగన్మోహన్ రెడ్డి తీరుతో ఆగ్రహంగా ఉన్నారు. జగన్ వైఖరిలో మార్పు రాకపోవడంతో పార్టీని వీటడమే మేలన్న నిర్ణయానికి ఆయన వచ్చారు. కార్యకర్తలతో వరుసగా భేటీలు నిర్వహిస్తూ వచ్చిన ఆయన పార్టీకి రాజీనామా చేసేందుకు డిసైడ్ అయ్యారు. ఆయనే నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన నైరాస్యం అలముకుంది. ఇప్పుడు మహీధర్ రెడ్డి గుడ్ బై చెబితే మరింత సంక్షోభం ఖాయం ఆ పార్టీకి.మానుగుంట మహిధర్ రెడ్డికి కందుకూరు రాజకీయాల్లో మంచి నేపథ్యం ఉంది. బలమైన క్యాడర్ కూడా ఉంది. మానుగుంట ఆదినారాయణ రెడ్డి వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ద్వారా. 1989లో తొలిసారిగా కందుకూరు నుంచి పోటీ చేసి గెలిచారు. 1994లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఓటమి చవి చూశారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో సైతం విజయాన్ని దక్కించుకున్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా కూడా వ్యవహరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కీలకమైన మున్సిపల్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2014 ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019లో మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు.. 2024 ఎన్నికల్లో జగన్ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు మహిధర్ రెడ్డి దూరంగా ఉన్నారు. దాదాపు రెండేళ్లుగా ఆయన పార్టీలో యాక్టివ్ గా లేరు. ఇటీవల వరుసగా పార్టీ శ్రేణులతో పాటు అనుచరులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. పసుపు కండువా కప్పుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉండి.. ఆ తరువాత నెల్లూరు జిల్లాలో విలీనమైన కందుకూరు నియోజకవర్గంలో మహీధర్ రెడ్డి టిడిపిలో చేరితే ఒక ఊపు రావడం ఖాయం అని విశ్లేషకులు భావిస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, క్లీన్ ఇమేజ్ ఉన్న మహిధర్ రెడ్డి వంటి సీనియర్ నేత పార్టీని వీడితే కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపడం ఖాయం. మహీధర్ రెడ్డిని పార్టీని వీడకుండా జగన్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలితం ఇవ్వడం లేదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుగులు

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్ర పై వెనుకబాటు ఒక అపవాదు ఉంది. విశాఖ జిల్లాను పక్కన పెడితే విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉన్నాయన్నది ఇప్పటివరకు ఉన్న ప్రచారం. అయితే దానికి చెక్ పడనుంది. ఉత్తరాంధ్ర అన్ని విధాల అభివృద్ధికి పునాది పడింది. వచ్చే నెలలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితం చేయనున్నారు. మరోవైపు విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇప్పటికే గూగుల్ డేటా సెంటర్ రాకతో.. ఐటీ అనుబంధ పరిశ్రమల చూపు విశాఖ వైపు ఉంది. కేవలం విశాఖ మాత్రమే కాదు విజయనగరం తో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనేది ఉత్తరాంధ్రకు గేమ్ చేంజర్గా నిలవనుంది. అన్ని రంగాల అభివృద్ధికి ఇది దోహదం కానుంది. పైగా సువిశాల తీర ప్రాంతం ఉత్తరాంధ్ర సొంతం. పర్యాటకంగానూ చాలా కీలక ప్రాజెక్టులు నిర్మితం కానున్నాయి ఉత్తరాంధ్రలో. కేవలం ఉత్తరాంధ్ర మాత్రమే కాదు పక్కనే ఉన్న ఒడిస్సా, చత్తీస్గడ్ ప్రజలు సైతం భోగాపురం ఎయిర్పోర్ట్ మీదుగా రాకపోకలు సాగించనున్నారు. కచ్చితంగా ఇది విశాఖ తో పాటు ఉత్తరాంధ్రకు కలిసి వచ్చే అంశం. ఇతర రంగాల్లో కూడా అభివృద్ధి సాధిస్తే ఆదాయం భారీ స్థాయిలో సమకూరే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖ- రాయపూర్ గ్రీన్ హైవే ఈ ఏడాది అందుబాటులోకి రానుంది. ఒడిస్సా తో పాటు చత్తీస్గడ్ వరకు 500 కిలోమీటర్ల మేర ఈ రహదారి దాదాపు నిర్మితమైంది.

## లక్షల్లో ఫీజులు

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను అదుపు చేయడానికి సరైన చట్టాలు లేకపోవడం ఈ పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. విద్య అనేది ఒక ప్రాథమిక హక్కుగా కాకుండా కేవలం డబ్బు ఉన్నవారికే దక్కే విలాసవంతమైన వస్తువుగా మారిపోవడం నేటి సమాజంలో అత్యంత విచారకరం. విజయవాడకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి రమేశ్ నెలవారీ జీతం రూ.45,000. రెండేళ్ల క్రితం ఆయన తన ఇద్దరు పిల్లలలో ఒకరిని ఐదీూజు పాఠశాలలో చేర్పించడానికి మొత్తం రూ.50,000కు పైగా ఫీజు చెల్లించారు. ఈ ఏడాది తన రెండో బిడ్డను చేర్పించడానికి రూ.60,000కు పైగా చెల్లించాల్సి వచ్చింది. రమేశ్? ఒక్కరే కాదు మధ్యతరగతి తల్లిదండ్రులలో అత్యధికులు తమ పిల్లల విద్య కోసం నిధులు సమకూర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై నియంత్రణ లేకపోవడంతో, యాజమాన్యాలు ఇష్టానుసారంగా రేట్లను పెంచుతూ కఠినంగా వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే తల్లిదండ్రుల ఆశలను వారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.
విజయవాడలో ప్రైవేట్ పాఠశాలల్లో ూఖ+ ఫీజులు రూ.40,000 నుంచి రూ.70,000 వరకు ఉన్నాయి. ఎనిమిదవ తరగతి పైబడిన తరగతులకు, కొన్ని కార్పొరేట్ పాఠశాలలు రూ.1.5 లక్షలకు పైగా వసూలు చేస్తున్నాయి.
తిరుపతిలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ కోసం ఏటా రూ.45,000 నుంచి రూ.75,000 వరకు వసూలు చేస్తున్నాయి. ూఖ+ -ఖఖ+ ఫీజులు రూ.65,000 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్నాయి.
1 నుంచి 5వ తరగతి వరకు ఫీజులు రూ.75,000 నుంచి రూ.1.25 లక్షల వరకు ఉన్నాయి. విద్యార్థులు పై తరగతులకు వెళ్లేకొద్దీ ఫీజులు పెరుగుతూనే ఉంటాయి. విశాఖపట్నంలోని కొన్ని విద్యాసంస్థలు ఈ ఏడాది తమ ఫీజులను రూ.15,000 నుంచి రూ. 20,000 వరకు పెంచాయి. ఇక్కడి ఒక కార్పొరేట్ పాఠశాలలో ూఖ+ ఫీజు రూ.47,000 కాగా, పాఠ్యపుస్తకాల కోసం అదనంగా రూ. 11,000 వసూలు చేస్తున్నారు. అదే నగరంలో ఒక ప్రముఖ పాఠశాల నాలుగో తరగతికి ఏడాదికి రూ.1.20 లక్షల వరకు వసూలు చేస్తోంది. "అంతర్జాతీయ" పాఠశాలలుగా గుర్తింపు పొందిన వాటిలో ఫీజులు ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు కూడా భరించలేని విధంగా ఉన్నాయి. అక్కడ ప్రారంభ ఫీజు మాత్రమే రూ.90,000గా ఉంది.
వారు వివరించరు -ఎవరూ అడగరు : ఫీజులను ఇంత భారీగా ఎందుకు పెంచారో ఏ విద్యాసంస్థ కూడా వివరించడం లేదు. అలాగే ఈ పెంపునకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాన్ని కూడా అందించడం లేదు. అర్హతగల ఉపాధ్యాయులు లేని లేదా తమ వద్దకు వచ్చే విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఆట స్థలాల వంటి మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యే పాఠశాలల్లో కూడా ఏటా ఫీజులు పెరుగుతూనే ఉన్నాయి. కొన్ని కార్పొరేట్ ప్రముఖ పాఠశాలలు ఏటా 10% నుంచి 15% వరకు ఫీజులను పెంచుతున్నాయి. ఫీజులను నియంత్రించడానికి పాఠశాల విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మండల విద్యాధికారి (వీఈూ), డిప్యూటీ డీఈఓ, లేదా డీఈఓలకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఫీజుల పెంపుపై తల్లిదండ్రులు ఫిర్యాదులు చేయడానికి ప్రత్యేక యంత్రాంగం ఏదీ లేదు. ఫలితంగా పాఠశాల యాజమాన్యాలు ఎంత మొత్తం డిమాండ్ చేస్తే అంత మొత్తం చెల్లించక తప్పడం లేదు. డిమాండ్ ఎక్కువగా ఉన్నచోట విరాళాలు : ఎక్కువ డిమాండ్ ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విరాళాలు సేకరిస్తున్నాయి. విజయవాడలోని ఒక పాఠశాల రూ.60,000 విరాళం సేకరిస్తుండగా విశాఖపట్నంలోని ప్రముఖ పాఠశాలలు కూడా విరాళాల రూపంలో రూ.50,000 పైగా వసూలు చేస్తున్నాయి. ట్యూషన్ ఫీజులకు అదనంగా తల్లిదండ్రులు ప్రతి సంవత్సరం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను విద్యాసంస్థ నుంచే కొనుగోలు చేయాలి, వాటిని ఎటువంటి ప్రశ్న లేకుండా నిర్దేశించిన ధరలకే కొనాలి. పిల్లల విద్యకే అధిక వ్యయం అవుతుంది : దిగువ-మధ్యతరగతి పేద కుటుంబాలకు, వారి ఆదాయంలో అత్యధిక వాటా పిల్లల విద్యపైనే ఖర్చవుతుంది. విద్యార్థులు పై తరగతులకు వెళ్లే కొద్దీ కొన్ని పాఠశాలలు ఫీజులను విపరీతంగా పెంచుతాయి. తమ పిల్లలను అక్కడ చేర్పించిన మధ్యతరగతి తల్లిదండ్రులు తరచుగా వారిని మాన్పించలేని పరిస్థితిలో ఉంటారు, దీంతో ఫీజులు చెల్లించడానికి అప్పు చేయవలసి వస్తుంది.

## డేటా సెంటర్లకు నిరంతర విద్యుత్

-మొదటిపేజీ తరువాయి

డేటా సెంటర్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విశాఖ ప్రాంతంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు దాదాపు 9.1 గిగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని ఇంధనశాఖ అంచనా వేస్తోంది. 2036-37 నాటికి మొత్తం డిమాండ్ 15 గిగావాట్లకు చేరుతుందని భావిస్తోంది. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒడిశా నుంచి వచ్చే జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో ఉత్తరాంధ్ర ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను అనుసంధానించే ప్రణాళికను ట్రాన్స్‌కో రూపొందించింది. కొత్త విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం ద్వారా జాతీయ గ్రిడ్ నుంచి విద్యుత్‌ను సులభంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రత్యేక సబ్‌స్టేషన్లు నిర్మించనున్న సంస్థలు: అదే సమయంలో రాయలసీమలోని పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తయ్యే గ్రీన్ ఎనర్జీని ఉత్తరాంధ్రకు తరలించేందుకు ప్రతిపాదించిన రూ.21,800 కోట్ల గ్రీన్ ఎనర్జీ కారిడార్‌తో కూడా ఈ నెట్‌వర్క్‌ను అనుసంధానించనున్నారు. దీంతో భవిష్యత్తులో డేటా సెంటర్లకు పెద్దఎత్తున పచ్చ విద్యుత్ అందే అవకాశం ఉంది. పెందుర్తి, అచ్యుతాపురం, పలాస, పద్మనాభం, మాకవరపాలెం ప్రాంతాల్లో 765 కెవీ, 400 కెవీ, 220 కెవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తర్లువాడ, ముడసర్లోవ, పోలిపల్లి, చిన్నిపాలెం ప్రాంతాల్లో డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలే ప్రత్యేక సబ్‌స్టేషన్లను నిర్మించనున్నాయి.

**ఇంధనశాఖ అంచనాలు ఇవీ:**

విశాఖ ప్రాంతంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు 9.1 గిగావాట్ల విద్యుత్ అవసరం.
2036-37 నాటికి మొత్తం విద్యుత్ డిమాండ్ సుమారు 15 గిగావాట్లకు చేరుతుందని అంచనా. ఈ అవసరాలను తీర్చేందుకు వీలుగా నెట్?వర్క్ అభివృద్ధిపై ఏపీ ట్రాన్స్?కో దృష్టి పెట్టింది.
విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ట్రాన్స్?మిషన్ లైన్లు, కొత్త సబ్?స్టేషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించింది. పెందుర్తి, మరడాం, అచ్యుతాపురం, పలాస, పద్మనాభం, మాకవారిపాలెంలో నెట్?వర్క్ అనుసంధానానికి 765 కె.వి., 220 కె.వి. సబ్?స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయించింది.
తర్లువాడ, ముడసర్లోవ, పోలిపల్లి, చిన్నిపాలెం వద్ద డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలు కొత్త సబ్? స్టేషన్లను ఏర్పాటు చేస్తాయి.
డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా ఎదిగే అవకాశాలు: రాంబిల్లి డేటా సెంటర్ క్లస్టర్ అభివృద్ధిపై ట్రాన్స్‌కో ప్రత్యేక దృష్టి సారించింది. కాకినాడ ఎస్ఈజెడ్ నుంచి అచ్యుతాపురం, పెందుర్తి, రాంబిల్లి ప్రాంతాలకు ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనుంది. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ పెందుర్తిలో 765 కెవీ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టింది. గూగుల్, రిలయన్స్, టీసీఎస్ హైపర్ వాల్ట్, కంట్రోల్ ఎస్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖ ప్రాంతంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు రావడంతో, భవిష్యత్తులో ఈ ప్రాంతం దేశంలోనే కీలక డిజిటల్ మౌలిక వసతుల కేంద్రంగా ఎదిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వడ్డెరలకు ఇచ్చిన హామీని నెరవేర్చాం

-మొదటిపేజీ తరువాయి



"యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఆ సమయంలో వడ్డెర సోదరులు తమ కులవృత్తిని కొనసాగించడానికి క్వారీలు కేటాయించాలని నన్ను కోరారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ జీవో జారీ చేశాం" అని తెలిపారు. తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వడ్డెర సంఘాల నేతలు, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కులవృత్తికి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు వారు మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# దక్షిణ్ ఎనర్జీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం పంచకర్ల.





* కలెక్టర్, డీఎస్పీ సహా అధికారులు బాధిత కుటుంబాలతో, యాజమాన్యం తో చర్చలు జరుపుతున్నారు.
* నిర్లక్ష్యం ఉంటే కంపెనీ యాజమాన్యం పై కఠిన చర్యలు.

**పరవాడ, పెన్ సత్తా, జూన్ 23:** మంగళవారం తెల్లవారు జామున పరవాడ ఇండస్ట్రియల్ పార్క్ లో దక్షిణ్ ఎనర్జీ కెమికల్ కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృత్యువాత పడిన ఇద్దరు కార్మికుల కుటుంబ సభ్యులను, ఫార్మాసిటీ లోనూ, కేజీహెచ్ వద్ద శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులతో చర్చించి ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వపరంగాను, అటు కంపెనీ యాజమాన్యం నుండి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ వద్ద, అనంతరం విశాఖ నగరంలో కేజీహెచ్ వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఫార్మా సిటీలో ఇలాంటి దురదృష్ట ఘటనలు తరచూ జరగడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని, ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తుందోన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రానికి స్పష్ట మైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇంకా ప్రమాదాలు జరుగుతుండటం విచారకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలుష్యం నివారణ, పరిశ్రమల్లో ప్రమాదాల అరికట్టడం పై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని స్పష్టం చేశారు. అయితే ఈ ఘటన పై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి గల కారణాల పై జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపడతారని వివరించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదేమైనా ఘటన జరిగిన వెంటనే ఆ కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు చర్యలు చేపట్టాల్సి ఉందని, అలాకాకుండా వారు పరారు కావడం సరైనది కాదని పేర్కొన్నారు. దీని పై కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, భయపడి వేరేచోటకు వెళ్ళినట్లు వారు చెప్పారని ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రమాదంలో చోడవరం సమీపం లోని గోవాడ గ్రామానికి చెందిన 34 ఏళ్ల వేపాడ వెంకటేష్ దుర్మరణం చెందగా, అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వారంతా అనాధలు అయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. అలాగే అచ్యుతాపురం మండలం జగ్గన్న పేటకు చెందిన 24 ఏళ్ల బోడెపు త్రినాథ్ అసువులు బాయడంతో అతని కుటుంబం రోడ్డున పడిందని వాపోయారు. మృతి చెందిన వెంకటేష్, త్రినాధులను తీసుకురాలేకపోయినా ఆ కుటుంబాలకు మంచి ఆర్థిక తోడ్పాటు అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రమేష్ బాబు హామీ ఇచ్చారు. ఫార్మాసిటీలలో కంపెనీ యాజమాన్యాలు కార్మికుల రక్షణ కోసం పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# దక్షిణ ఎనర్జీ పరిశ్రమ అగ్నిప్రమాదం పై విచారణ జరపాలి గనిశెట్టి.



**యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.**

**మరణించిన కార్మికులకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి.**

**పరవాడ, పెన్ సత్తా, జూన్ 23:** ఇండస్ట్రియల్ జోన్ లో మంగళవారం తెల్లవారు జామున జరిగిన దక్షిణ ఎనర్జీ పరిశ్రమ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని సిఐటియు నేత గనిశెట్టి సత్యనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గోవాడకు చెందిన వేపాడ వెంకటేష్ (34), అచ్యుతపురం మండలానికి చెందిన త్రినాథ్ (24) మృతి చెందడం ఎంతో బాధాకరం. మృతుల కుటుంబాలకు సిఐటియు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమేనని సిఐటియు స్పష్టం చేస్తోంది. కార్మికులను 24 గంటలు పనిచేయించడం, భద్రతా ప్రమాణాలను పూర్తిగా విస్మరించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీల పై తనిఖీలు జరపాల్సిన కార్మికశాఖ, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టరేట్ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కంపెనీల్లో తనీఖీలు నిలుపుదల చేయడంతో యాజమాన్యాలు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు పరిశ్రమల యాజమాన్యాలకు దాసోహం అవుతూ, కార్మికుల ప్రాణాలను గాలికి వదిలేయడం దుర్మార్గం. అభివృద్ధి పేరుతో కంపెనీలకు ఎర్రతివాచీలు పరచడం తప్ప, కార్మికుల భద్రత పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వ్యవహరించడాన్ని సిఐటియు ఖండిస్తుంది. జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. పరిశ్రమల యాజమాన్యాలు లాభాల కోసం కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుండగా, ప్రభుత్వం వాటికి కొమ్ముకాస్తూ భద్రతా నియమాలను అమలు చేయించడంలో విఫలమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దక్షిణ ఎనర్జీ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయించేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. కార్మికుల ప్రాణాల భద్రతకు హామీ ఇచ్చే విధంగా కఠిన చర్యలు తీసుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిఐటియు నేతలు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు, సిఐటియు జిల్లా నాయకులు రొంగలి రాము, సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు హాజరయ్యారు.

# ఫార్మాసిటీలో అగ్నిప్రమాద ఘటన పై ఎంపీ సిఎం రమేష్ దిగ్భ్రాంతి.

* క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి..
* సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచన.
* మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 23:** పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాద ఘటన పై క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సిఎం రమేష్. పరవాడ ఫార్మాసిటీలోని దక్షిణ్ ఎనర్జీ సంస్థలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారుల ద్వారా తెలుసుకుని సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను కోరారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి అవసర మైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటన పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసర మైన సహాయ చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.




# వెంపాడు టోల్ ప్లాజా వద్ద భారీగా గంజాయి పట్టివేత

* నక్కపల్లి పోలీసుల అదుపులో నలుగురు నిందితుల అరెస్టు
* కోటి 32 లక్షల విలువచేసే 264 కేజీల గంజాయి స్వాధీనం






**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 23:** అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, వేంపాడు టోల్ ప్లాజా వద్ద భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. ఈగల్ టీమ్ నుండి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వెంపాడు జంక్షన్ సమీపంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించిన నక్కపల్లి పోలీస్ బృందం రెండు కార్లలో తరలిస్తున్న రూ. కోటి 32 లక్షలు విలువగల 264 కేజీల గంజాయిని సోమవారం సాయంత్ర సమయంలో చాకచక్యంగా పట్టుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తేది 22.06.2026న సుమారు 6 గంటల సమయంలో హైదరాబాద్ నుండి అద్దెకు తీసుకొచ్చిన ఇన్నోవా కారు తో పాటు పైలట్ వాహనం (ఎర్టిగా కారు)ను వెంపాడు జంక్షన్ సమీపంలో పోలీసులు అడ్డగించారు.

ఇన్నోవా కారులో ఉన్న కవటి సాయి తేజ (హైదరాబాద్ నివాసి, వృత్తి: డ్రైవర్) సచిన్ గెహ్లాట్ (మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడు, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తూ కిరాణా దుకాణంలో పనిచేస్తున్నట్లుగా గుర్తించారు. ఎర్టిగా కారులో ఉన్నవారు సోమేష్ (కేరళ రాష్ట్రానికి చెందినవాడు, ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు) మరియు రాజబాబు (రోలుగుంట నివాసి, ఎర్టిగా కారు యజమాని మరియు డ్రైవర్)గా గుర్తించారు.

తనిఖీ సమయంలో 264 కిలోల గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ మత్తు పదార్థాన్ని ఎన్ డి పి ఎస్ చట్టం నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

విచారణలో, రవాణా నెట్‌వర్క్‌లో వెనుక లింక్‌గా మలసాల మోహన్ అలియాస్ వెంకట్ అలియాస్ పరమేశ్ (రోలుగుంట నివాసి) ముందరి లింక్‌గా సలీమ్(మంగలోర్) మరియు షాజహాన్ (కేరళలో) నివసిస్తూ, ఈ గంజాయి స్వీకరించాల్సిన వారు) గుర్తించబడ్డారు.

ఏ 1-- సోమేష్, కేరళ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు.

ఏ 2-- కవటి సాయి తేజ, హైదరాబాద్ నివాసి, వృత్తి: కారు డ్రైవర్.

ఏ 3--సచిన్ గెహ్లాట్, మధ్యప్రదేశ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు, వృత్తి: కిరాణా దుకాణ కార్మికుడు.

ఏ 4-- రాజబాబు, అనకాపల్లి జిల్లా రోలుగుంట ఎర్టిగా కారు యజమాని మరియు డ్రైవర్. 264 కిలోల గంజాయి, ప్రభుత్వ విలువ నిర్ధారణ మెమో ప్రకారం సుమారు రూ.1,32,00,000/-(అక్షరముల ఒక కోటి ముప్పై రెండు లక్షలు) విలువైనది. నిందితుల వెల్లడింపు ప్రకారం, ఈ గంజాయిని సుమారు కిలోకు రూ.10,000/- చొప్పున కొనుగోలు చేసినట్లు, మొత్తం కొనుగోలు విలువ సుమారు రూ.26,40,000/-(ఇరవై ఆరు లక్షల నలభై వేలు రూపాయలు) గా ఉందని

ఒక టయోటా ఇన్నోవా కారు( ఈ ఇరవై నాలుగు లక్షలు),ఒక మారుతి సుజుకి ఎర్టిగా కారు.( పదమూడు లక్షలు), ఐదు మొబైల్ ఫోన్లు

సీజ్ చేయబడిన మొత్తం విలువ రూ.1,69,00,000లు గా నిర్ధారించడమైనది అన్నారు.మలసాల మోహన్ అలియాస్ వెంకట్ అలియాస్ పరమేశ్, రోలుగుంట నివాసి, చోడవరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.125/2016లోని గత ఎన్ డి పి ఎస్ కేసులో నిందితుడు.సోమేష్, కేరళ నివాసి, కేరళలోని తిరునెల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.33/2015లోని గత ఎన్ డి పి ఎస్ కేసులో నిందితుడుగా ఉన్నారు. గంజాయి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన నక్కపల్లి సిఐ జై మురళి, ఎస్సై సన్నీ బాబు పోలీస్ సిబ్బందిని నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు అభినందించారు.

# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమకం గుర్రపు ప్రసాద్




**పెన్ సత్తా, జూన్ 23**హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా సోమవారం తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా డి సి సి భవన్ లో ప్రమాణం స్వీకారం గుర్రపు ప్రసాద్ చేశాడు. ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, సహకరించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెనుకాల వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా ప్రమాణస్వీకారానికి తరలివచ్చిన మిత్రులు,శ్రేయోభిలాషులు,చిన్న పెద్ద హాజరై నన్ను మీ పెద్ద మనసుతో ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ హృదయపూర్వక వందనాలు అన్నారు .

## ఒకే వ్యక్తికి ఒకే ఓటు.. ఎస్ఐఆర్ లక్ష్యం..

- అవగాహన కోసం ఇబ్రహీంపట్నంలో 2కే రన్..
- ఈ నెల 28 నుంచి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రారంభం: ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి..




**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, పెన్ సత్తా, జూన్ 23**ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థానం కల్పించి, ఒకే వ్యక్తికి ఒకే ఓటు అనే సూత్రాన్ని అమలు చేయడమే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వై. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆయన ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 2కే రన్ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లను చేర్చడంతో పాటు, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారినవారు, అనర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, సవరణలు లేదా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30వ తేదీలోపు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం సెప్టెంబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు 359 మంది బీఎల్‌వోలు, 39 మంది సూపర్వైజర్లతో పాటు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు ఆర్డీఓ వెల్లడించారు. ప్రజలు పూర్తి సహకారం అందించి తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్‌వో మద్ది మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం, మంచాల మండలాల తహసీల్దార్లు సునీతారెడ్డి, ప్రసాద్‌రావు, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

### తాసిల్దార్ వేణుగోపాల్ ను మర్యాదపూర్వకంగా
## కలిసిన టిడిపి ఎస్సీ సెల్ నేతలు



**పెన్ సత్తా, జూన్ 23** పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు తీసుకున్న వేణుగోపాల్ ను తెలుగుదేశం పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ వీరయ్య , తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , 33 వ వార్డు ప్రెసిడెంట్ మూకిరి సతీష్ , ప్రధాన కార్యదర్శి కొండెపాటి రమేష్ బాబు , దార్లసుబ్బారావు , ఐ టి డి పి బొంత వేణు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి పెన్ సత్తా, జూన్ 23** జిల్లాలోని వివిధ మండలాలో నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.

భువనగిరి పట్టణంలో వందన కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను పరిష్కరించి ఇడ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టి జె ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి నాగరాజు,కదిర్, భువనగిరి మండల కార్యదర్శి అల్తాఫ్,గుండాల అధ్యక్షులు నరేష్, మోత్కూర్ అధ్యక్షులు నర్సింహా, అడ్డగూడూర్ అధ్యక్షులు సందీప్, తుర్కపల్లి కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

## అపోహలు వీడి నమ్మకం ఉంచండి... అసాధ్యాన్ని సుశాధ్యం చేస్తాం...




- సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా 'శ్రీనివాస్ బొట్ల...

**రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, పెన్ సత్తా, జూన్ 23**మలక్పేట యశోద హాస్పిటల్ యాజమాన్యం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.వెన్నెముక శస్త్రచికిత్స అనగానే పక్షవాతం వస్తుందని లేదా జీవితాంతం మంచాన పడాల్సి వస్తుందనే భయాలు, అపోహలు చాలామందిలో ఉన్నాయి. కానీ నేటి ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ అపోహలన్నీ పటాపంచలవుతున్నాయని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు నిరూపించారు. తీవ్రమైన వెన్నెముక నరాల నొక్కుడు సమస్యతో కదలలేని స్థితికి చేరుకున్న ఒక రోగికి విజయవంతంగా శస్త్రచికిత్సను పూర్తి చేసి, ఆమెకు మళ్లీ నడిచే భాగ్యాన్ని కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన ఏలేటి విమల (53) గత కొంతకాలంగా తీవ్రమైన నడుము నొప్పి, కుడి కాలికి పాకే నొప్పి, రెండు కాళ్లలో తిమ్మిర్లు, మొద్దుబారడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కనీసం నడవలేని స్థితిలో ఆమె మలక్‌పేట్ యశోదా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు నిర్వహించిన ఐస్కాంత ప్రతిధ్వని ఇమేజింగ్ (ఎమ్మార్ఐ) పరీక్షల్లో ఆమెకు వెన్నెముకలోని బహుళ స్థాయిలలో నడుము భాగపు నరాల మార్గం ఇరుకుగా మారడం, వెన్నెముక పూసల మధ్య ఉండే మెత్తటి డిస్క్ జరగడం వల్ల నరాలపై తీవ్ర ఒత్తిడి పెరిగినట్లు గుర్తించారు. దీనివల్ల కాళ్లకు రక్తం, నరాల ప్రసరణ తగ్గి రోజువారీ పనులు కూడా క్లిష్టంగా మారాయి.యశోదా ఆసుపత్రి సీనియర్ వెన్నెముక, నాడీ శస్త్రచికిత్స నిపుణులు డా. శ్రీనివాస్ బొట్లఆధ్వర్యంలో రోగికి గత మే నెలలో స్పృహ తప్పించే మందు ఇచ్చి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. వెన్నెముక పూసల స్థాయిలలో ప్రత్యేక స్క్రూలు, గట్టి టైటానియం రాడ్లను అమర్చి వెన్నెముకను కదలకుండా స్థిరపరిచారు. వెన్నెముక వెనుక ఎముక భాగాన్ని కొద్దిగా తొలగించి, నరాల మూలాలపై ఉన్న ఒత్తిడిని పూర్తిగా తొలగించారు.శస్త్రచికిత్స అనంతరం రోగికి యాంటీబయాటిక్స్, శారీరక వ్యాయామ చికిత్స (ఫిజియోథెరపీ) నిపుణుల పర్యవేక్షణలో నడక శిక్షణ ప్రత్యేక పునరావాస సేవలు అందించారు. ప్రస్తుతం రోగి తీవ్రమైన నడుము నొప్పి, కాలి నొప్పి నుండి పూర్తి ఉపశమనం పొందారు. కాళ్లలో తిమ్మిర్లు తగ్గి, ఎటువంటి సాయం లేకుండా పూర్తి స్వతంత్రంగా నడవగలుగుతున్నారు. ఎటువంటి శస్త్రచికిత్సానంతర సమస్యలు లేకుండా స్థిరమైన ఆరోగ్యంతో ఆమె ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు.

వెన్నెముకకు శస్త్రచికిత్స చేయించుకుంటే మంచానికే పరిమితం కావాల్సి వస్తుందనేది కేవలం అపోహ మాత్రమే. బహుళ స్థాయిల్లో నరాలపై ఒత్తిడి అధికంగా ఉన్నప్పుడు ఒత్తిడిని తొలగించే, స్థిరపరిచే శస్త్రచికిత్సలు అద్భుతమైన ఫలితాలు ఇస్తాయి. ఈ కేసులో సాధించిన విజయమే అందుకు నిదర్శనం. కాలం చెల్లిన నమ్మకాలను పక్కనబెట్టి, సకాలంలో సరైన వైద్య నిర్ణయం తీసుకుంటే వెన్నెముక సమస్యల నుంచి సంపూర్ణ విముక్తి సాధ్యం అన్నారు.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం కావడంపై యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి , అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదురు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నాడీ శస్త్రచికిత్స ఆపరేషన్ థియేటర్లు, నిరంతర నిఘా వ్యవస్థలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని, రోగులను తిరిగి సాధారణ జీవితానికి చేరువ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## లంబాడి జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్సై ప్రశాంత్ బాబుకు సన్మానం




**మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెన్ సత్తా, జూన్ 23**బయ్యారం పోలిస్టేషన్ లో ఎస్సైగా ప్రశాంత్ బాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ లంబాడి జేఏసీ నాయకులు మర్యాద పూర్వకంగా ఎస్సైని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్,జరుపుల శ్రీను నాయక్,సర్పంచ్ అజ్మీరా దేవోజీ నాయక్,జాటోత్ రవి,అజ్మీరా శ్రీకాంత్,గుగులోత్ నరేష్, భూక్యా చిరంజీవి,భూక్యా లక్ష్మాన్,భూక్యా నాగ,అజ్మీరా అరుణ్ తదితరులు కలిశారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో గిరిజనులు,గిరిజనేతరులు కలిసిమెలిసి ఉండాలని,శాంతిభద్రతలకు అందరు సహకరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని,ఎవరైనా అనుమానస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# రైతు వేదికలలో ప్రారంభమైన విత్తనల పంపిణీ.



**మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెన్ సత్తా, జూన్ 23** బయ్యారం మండలంలోని రైతువేదికలలో వానాకాలం సాగుకు అవసరమైన విత్తనాల విక్రయాల కోసం మండల వ్యవసాయ అధికారి కే. రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు ఘనంగా ప్రారంభించారు.బయ్యారం రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాను బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

రామచంద్రాపురం రైతువేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను రామచంద్రాపురం సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్,కొత్తపేట రైతువేదికలో నిర్వహించిన విత్తన మేళాను సింగారం సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్ ప్రారంభించి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

రైతువేదికలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా విత్తన విక్రయదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయిస్తున్నారు.పలువురు రైతులు విత్తనాలను కొనుగోలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విత్తన మేళా ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని ఏఓ రాజు రైతులను కోరారు.మండలంలోని అన్ని రైతువేదికలలో నిర్వహించిన విత్తన మేళాలకు పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.రైతులకు అవసరమైన సూచనలు,సలహాలు అందిస్తూ విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించారు.

## అన్ని రకాల సన్నలకు బోనస్ ఇవ్వాలి- తెలంగాణ రైతు సంఘం బయ్యారం మండల కమిటీ




**మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెన్ సత్తా, జూన్ 23.** మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన విత్తనమేల కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారి కె. రాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 7 రకాల వరి విత్తనాలు పండించాలని కోరుతూ చేసిన ప్రకటను స్వాగతిస్తున్నాం. కానీ బయ్యారం మండలంలో ఈ7 రకాల విత్తనాలు ఇంకుడి పంట భూములకు, వాతావరణానికి, నీటి వనరులకు తగిన విధంగా ఉండవు. ఈ 7 రకాల పంటలు వేస్తే రైతుకు ఎకరాకి 20 బస్తాలు కూడా పండే పరిస్థితి ఉండదు. రైతులకు పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి కూడా ఉండదు కాబట్టి అన్ని రకాల సన్నాలను ప్రభుత్వం కొనుగోలు చేసి బోనస్ ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకుల డిమాండ్స్ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. అర్హతలు కలిగిన రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని. 1 ఎకరాకు 3 బస్తాలు యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు నంబూరి మధు, అంగిరేకుల నాగేశ్వరరావు, తిరుపతి రావు, యాకూబ్, వెంకన్న, సుదర్శన్ రావు, రాజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేతివానపల్లి గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట నిర్మాణానికి 50,000/- రూపాయలను ఇచ్చిన విరాళం...



**గద్వాల జిల్లా పెన్ సత్తా, జూన్ 23** జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు విరాళం.తన వంతు సహాయంగా గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచుకు,కమిటీ సభ్యులకు నగదు అందజేత.ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివోనిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్మాణానికి 50,000/- రూపాయలను నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు విరాళం ప్రకటించి,తనే స్వయంగా పార్టీ నాయకులతో కలిసి,గ్రామానికి వెళ్లి,గ్రామ సర్పంచుకు,ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. అంతక ముందు,శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీస్సులను పొందారు..

ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు కి గ్రామ సర్పంచు,ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు,గ్రామస్తులు శాలువతో ఘనంగా సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పద్మ వెంకటేష్ నాయక్,జనార్దన్,మాజీ సర్పంచు హనుమంతు,రాజారెడ్డి,శేఖర్ నాయుడు,తిరుమలేష్, చక్రధర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,జయ రాములు,నాగేందర్,చిన్న,రజినీ బాబు,పెద్ద ఈరన్న,నరసింహులు, తిమ్మప్ప,అశోక్,పరమేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## ఊర్ల దేవర మహోత్సవానికి బాసు హనుమంతు నాయుడు గారిని ఆహ్వానించిన గ్రామ నాయకులు



**గద్వాల పెన్ సత్తా, జూన్ 23** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు గారి స్వగృహం నందు ధరూర్ మండలం ఎములోనిపల్లి గ్రామంలో ఈ నెల 24వ తేదీన అనగా రేపు జరిగే లక్ష్మమ్మ,సవరమ్మ ఊర్ల దేవర మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారిని, గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పూలే బొక్కే ఇచ్చి,శాలువాతో సత్కరించి,ఆహ్వానించారు....

అదే విధంగా,ఊర్ల దేవర మహోత్సవానికి 15,000/- రూపాయలను విరాళం అందజేశారు....

ఈ కార్యక్రమంలో పూడూరు ఈశ్వర్, కురవ పల్లయ్య,శేఖర్ నాయుడు, తిరుమలేష్, శివ, నరేష్,తిమ్మప్ప, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# రైతు వేదికలలో విత్తన మేళా -- రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటే లక్ష్యం:

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -దీూ=

**మిర్యాలగూడ పెన్ సత్తా, జూన్ 23**వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటును కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతు వేదికలలో నిర్వహిస్తున్న

ఈ నెల లిలి23 నుండి 30వ తేదీ వరకు నిర్వహించ పడుతున్నామని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు విత్తన మేళాలో రైతులకు అవసరమైన వరి విత్తనాలు, పప్పు ధాన్యాల విత్తనాలు, సోయాబీన్, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఏ.పీ.తదితర వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు...రైతులు ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు...మిర్యాలగూడ క్లస్టర్ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పంటలకు అవసరమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారురైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు



ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పూజిత ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ యాతం శశిధర్ హేమ్లా నాయక్ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..


# అంబేద్కర్ నగర్ హత్య నిందితుల అరెస్ట్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 23** చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీలో ఇనగంటి నాగరాజు హత్య కేసులో నిందితుల అరెస్టు. డి.ఎస్.పి ఆదినారాయణ తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ నగర్ కు చెందిన శివాజీ సన్నాఫ్ శ్రీను అను అతను తన భార్యను అదే గ్రామానికి చెందిన ఇనగంటి నాగరాజు వెంట పడి వేధిస్తున్నాడు అని భర్త కి చెప్పగా 21 జూన్ 2026 న రాత్రి 10 : 20 గంటల సమయంలో సాధన శివాజీ అతని భార్య నాగేశ్వరి అతని చెల్లెలు పరిశుద్ధ అలియాస్ ప్రమీల పథకం ప్రకారంగా నాగరాజుని చంపాలని నిర్ణయించుకొని సాధన శివాజీ భార్య చెల్లెలి ప్రోద్బలంతో అదే రోజు రాత్రి 10 20 గంటల సమయంలో నాగరాజు ఇంటికి వెళ్లి ఇంటిలో పడుకుని ఉన్న నాగరాజుని కత్తితో పొడిచి పారిపోగా మంగళవారం శివాజీ ఇంటికి వచ్చినాడని సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ ఎం కరుణాకర్ తన సిబ్బందితో శివాజీ ఇంటికి వద్దకు వెళ్లి అరెస్టు చేసి విచారించి అరెస్టు చేసి అతని వద్దనుండి నాగరాజుని పొడిచి చంపిన కత్తినీ అతని ఒంటిపై ఉన్న టీ షర్టును స్వాధీన పరుచుకొని రిమాండ్ చేయటం జరిగిందని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ మీడియా సమావేశంలో తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ కరుణాకర్,టూ టౌన్ ఎస్ఐ లు రాజ శేఖర్, జీవన్ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు లేఖలు రాస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**పెన్ సత్తా, జూన్ 23** ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతి రోజు సాయంత్రం 4:30 గంటల నుండి 5:30 గంటల వరకు 1 గంట సమయం సచివాలయంలో లేదా ప్రజా భవన్‌లో ఉంటానని ఎమ్మెల్యేలకు లేఖలు రాస్తున్న భట్టి విక్రమార్క

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- పాల్వంచ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 23** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల బాలుర గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి రోహిత్ రాజు పాఠశాల విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి,అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారు, క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై, తమ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల ఆశలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, వైజ్ఞానిక పరిజ్ఞానం పిల్లలకు అవసరమని, సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని, చదువుల్లో లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనానికై క్రీడలపై ఆసక్తి చూపాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు.అనంతరం సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని, చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.



విద్యార్థినులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు. మహిళలకు, విద్యార్థినులకు రక్షణగా జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, అత్యవసర సమయాల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచనలు చేశారు.అనంతర రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.సుమారు 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్. సతీష్ కుమార్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎక్సైజ్ సీఐ ప్రసాద్, పోలీసు అధికారులు,పాఠశాల కళాశాల, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు వేయవద్దసిఐటియు విజ్ఞప్తి

- సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకోబ్ డిమాండ్




**గరిడేపల్లి పెన్ సత్తా, జూన్ 23**మండల తహసిల్దార్ స్రవంతి కి అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు వేయవద్దని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లకు బూత్ లెవెల్ సర్ డ్యూటీలు కేటాయించటం వల్ల గర్భిణీల సౌరక్షణ పౌష్టికాహారం వంటి ప్రధాన బాధ్యతలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని యాకూబ్ తెలిపారు పిల్లలకు సేవలు చేయాల్సిన సమయంలో సర్వేలకు వెళ్లడం వల్ల గర్భిణీలకు అత్యవసర సేవలు చాలా ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మానసిక ఒత్తిడికి ఎదుర్కొంటున్నారని తెలిపారు ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యార్థులు స్కూలుకు పోతున్న సమయంలో అంగన్వాడీ సెంటర్లలో పిల్లలు లేకపోతే ప్రభుత్వం సెంటర్లని క్యాన్సల్ చేస్తామని పక్క చెబుతుందని అన్నారు అంగన్వాడి టీచర్లు సరి డ్యూటీలకు వెళ్లే సమయంలో ప్రభుత్వ పాఠశాలలో వాళ్లు అంగన్వాడి స్కూల్ పిల్లలని స్కూలుకు తీసుకుపోతున్నారని అన్నారు దీనివల్ల సెంటర్లలో పిల్లలు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లో రద్దు చేస్తుందని గుర్తు చేశారు అయినప్పటికీ ఎంతో కష్టపడి బిఎల్ఓ డ్యూటీలు చేస్తున్న అంగన్వాడీ టీచర్లపై స్థానిక నాయకులు కొంతమంది అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు మధ్యాహ్నం ఒంటి వంటవరకు సర్వేలు చేస్తున్నారని తెలిపారు స్కూల్ టైం లో సర్వే కి వెళ్లడం వల్ల గ్రామాల్లో ప్రజలు అంగన్వాడి టీచర్లు ఉండటం లేదని విజయ చేస్తున్నారని అన్నారు దీని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడీ టీచర్లకు వీలువ డ్యూటీలు వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుందని సిఐటియు మండల కమిటీ విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో దేవా ఆనంద్ నరసింహా ఎల్ సందీప్ బేబీ శ్రీను వెంకటరమణ నాగమణి పాపయ్య నరసింహ వెంకన్న తులసి తదితరులు పాల్గొన్నారు



**పెన్ సత్తా, జూన్ 23** ముక్ర బీ గ్రామంలో తొలకరి వర్షం కురవడంతో రైతులు సంతోషంతో పత్తి విత్తనాలు నాటుతూ ఈ సవచరాం వర్షాలు లేవు ఎలినో ప్రభావం అనటంతో దిగులు చెందినా రైతన్నా రాత్రి కురిసినా వర్షానికి భగవంతుడి దీవెనలు రైతుల పైనా ఉంటాయి అనీ చెంలో పూజలు చేస్తూ భూతల్లి కి కొబ్బరి కాయకోటి ప్రారంభిచారు రైతులు ఏ. ప్రకాశ్ సంతోష్ మధుకర్ ఆనందరావు అన్నారు

# రైతు వేదికలో విత్తన మేళ కార్యక్రమం- ఈ ఏడు సన్న రకాల వరి సాగుకు 500, బోనస్

**చేగుంట పెన్ సత్తా, జూన్ 23** :మంగళవారం నాడు చేగుంట మండల రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం, వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ ఈ కార్యక్రమం నిర్వహించారు,

ఈ విత్తన మేళాలో ప్రధానంగా ప్రభుత్వం సూచించిన క్రింది ఏడు రకాల వరి విత్తనాలను ప్రదర్శించడం జరిగింది.

ఆ రకాలు:

బీపీటీ 5204 (సాంబ మసూరి)
RNR-15048 (తెలంగాణ సోనా)
KNM-1638
KNM-7715
WGL-44 (సిద్ధి)
హెచ్ఎంటీ (హెచ్ఎంటి)
జై శ్రీరామ్ (డబ్ల్యూ జి ఎల్-962)

పైన పేర్కొన్న విత్తనాలు ఈ నెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు మండల రైతువేదిక ద్వారా రైతులకు అందుబాటులో ఉంటాయని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# ఉగ్రవాదం, సైబర్ ముప్పులపై ఉక్కుపాదం



బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులు సీనియర్ భద్రతా అధికారులతో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రోజు సమావేశమయ్యారు. మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో ఉగ్రవాదం, సైబర్ భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో ఏర్పడుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. సమావేశం అనంతరం సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో స్పందించిన మోదీ- బ్రిక్స్ దేశాల మధ్య భద్రతా సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టెర్రరిజం సహా సైబర్ దాడులు, ఇతర అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొనేందుకు సభ్య దేశాలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. న్యూ దిల్లీ వేదికగా భారత జాతీయ భద్రతా సలహాదారు (చీూూ) అజిత్ డోభాల్ అధ్యక్షతన జరిగిన '16వ బ్రిక్స్ ఎన్ఎస్ఏ సమావేశం' విజయవంతమైంది. ఈ సదస్సుకు హాజరైన బ్రిక్స్ సభ్యదేశాల ఎన్ఎస్ఏలు, ఉన్నత స్థాయి భద్రతా అధికారుల బృందం ఆ తర్వాత మోదీతో సమావేశమైంది. ఈ సందర్భంగానే పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. 2026లో బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. గతంలో 2012, 2016, 2021 లలో కూడా అధ్యక్షత వహించగా ఇది నాలుగోసారి. ఇక ఈసారి రెసిలెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్, సస్టైనబులిటీ (స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత) అనే థీమ్‌తో భారత్ ముందుకు సాగుతోంది. అంటే ఈ ఇతివృత్తం ద్వారా సహకారం, ఆవిష్కరణలు, స్థిరత్వం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ సంవత్సరం భారత నాయకత్వంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, గ్లోబల్ సౌత్ దేశాల ప్రాధాన్యతలకు పూర్తి మద్దతు ఇవ్వడం వంటివి ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయని మోదీ చెప్పారు. మరింత సురక్షితమైన, సమగ్రమైన ప్రపంచ నిర్మాణానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. ఇక దిల్లీలో జరిగిన సమావేశానికి బ్రెజిల్, చైనా, రష్యా, సౌతాఫ్రికా, ఈజిప్ట్, యూఏఈ, ఇరాన్, ఇండోనేసియా, ఇథియోపియా, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. బ్రిక్స్ చీూూ సదస్సుకు నేతృత్వం వహించిన భారత ఎన్ఎస్ఏ అజితే డోభాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ అనేది ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన, ప్రత్యేకమైన కూటమి అని అభివర్ణించారు. ప్రస్తుతం ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన వేదికగా ఎదిగిందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక, భద్రతా వ్యవస్థల్లో మరింత కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకున్నాయని వ్యాఖ్యానించారు.

### 11 సభ్యదేశాల ప్రతినిధులు హాజరు

ఈ బ్రిక్స్ ఉన్నత స్థాయి సదస్సులో బ్రిక్స్ కూటమిలోని 11 ప్రధాన సభ్యదేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ, దక్షిణాఫ్రికా మంత్రి ఖుంబుజో, యూఏఈ జాతీయ భద్రతా మండలి ప్రధాన కార్యదర్శి అలీ మొహ్మద్ అల్ షంసీ, రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగూతో పాటు ఈజిప్ట్, ఇథియోపియా, బ్రెజిల్, ఇరాన్, ఇండోనేసియా దేశాలకు చెందిన అత్యున్నత రక్షణ, భద్రతా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో సరిహద్దు భద్రత, ఆహార ఇంధన భద్రత, వాతావరణ మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు.

### బ్రిక్స్ కూటమి దేశాలివే

బ్రిక్స్ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 4 ప్రధాన దేశాల కూటమిగా మొదలైంది. ముందుగా బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాతో దీ=×జ గా ఏర్పడగా తర్వాత సౌతాఫ్రికా చేరడంతో దీ=×జూ గా మారింది. ఇటీవలి కాలంలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా, ఇండోనేసియా వంటి కొత్త దేశాలు ఈ కూటమిలో అధికారికంగా చేరాయి. దీంతో ప్రస్తుతం మొత్తం 11 సభ్య దేశాలుగా ఉన్నాయి. థాయిలాండ్, వియత్నాం, మలేసియా సహా మరికొన్ని దేశాలు భాగస్వామ్య దేశాల హోదాలో చేరాయి.

# రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం



రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో అసాధారణ, విశేష సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. సాహిత్యం, విద్యా రంగానికి చేసిన విశేష సేవలకు గాను ప్రముఖ మలయాళ జర్నలిస్ట్ పి. నారాయణన్‌కు 'పద్మవిభూషణ్'ను ప్రదానం చేశారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.టి. థామస్ పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు.

### శిబు సోరెన్‌కు పద్మభూషణ్ అవార్డు

ప్రవాస భారతీయుడు, ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ దత్తాత్రేయుడు నోరి పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. ఝార్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు, దివంగత నేత శిబు సోరెన్‌కు ప్రకటించిన పద్మభూషణ్ అవార్డును ఆయన సతీమణి రూపీ సోరెన్ రాష్ట్రపతి నుంచి అందుకున్నారు. కళారంగానికి చేసిన సేవలకు గాను ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి, బాలీవుడ్ నేపథ్య గాయని అల్కా యాగ్నిక్‌లు పద్మభూషణ్ అందుకున్నారు. అలాగే, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సీనియర్ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. సినీనటుడు =. మాధవన్ పద్మశ్రీ అందుకున్నారు. వీరితోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు.

### రామారెడ్డి మామిడికి మరణానంతరం పద్మశ్రీ

ఇక, శాస్త్రవేత్త చంద్రమౌళి గడ్డమనుగుకు రాష్ట్రపతి ముర్ము పద్మశ్రీ అవార్డు అందజేశారు. డెయిరీ విభాగంలో రామారెడ్డి మామిడికి మరణానంతరం పద్మశ్రీ ప్రకటించగా కుటుంబ సభ్యులు స్వీకరించారు. ప్రసార భారతి మాజీ సీఈఓ, 'డీప్ టెక్ ఫర్ భారత్ ఫౌండేషన్' సహ వ్యవస్థాపకులు శశి శేఖర్ వెంపటి 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 5 పద్మవిభూషణ్‌లతో కలిపి మొత్తం 131 పద్మ అవార్డులను ప్రకటించింది. ఇందులో మే 25న జరిగిన తొలి విడత కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 65 మందికి పద్మ అవార్డులను ప్రదానం చేశారు. మిగిలిన వారికి ఇవాళ జరిగిన రెండో విడత అవార్డుల కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు రావడంపై ఆనందం వ్యక్తం చేసిన పలువురు

ఇదిలా ఉండగా, పద్మ అవార్డులు రావడంపై పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. లద్దాఖ్?లోని సుదూర ప్రాంతానికి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా డైరెక్టర్ డాక్టర్ పద్మ గుర్మెట్‌కు పద్మశ్రీ అవార్డు వరించింది. హిమాలయ సాంప్రదాయ వైద్య విధానాన్ని పరిరక్షించడం, ప్రచారం చేయడంలో ఆయన చేసిన కృషికి గాను ఈ గౌరవం దక్కింది. అయితే, లద్దాఖ్? వంటి మారుమూల ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఈ అవార్డు దక్కడం తనకే కాకుండా మొత్తం సోవా-రిగ్పా సమాజానికి దక్కిన గొప్ప గౌరవమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

### 320 పాఠశాలలు, కళాశాలల స్థాపన

మరొక పద్మశ్రీ గ్రహీత, కర్ణాటక లింగాయత్ ఎడ్యుకేషన్? సొసైటీ ఛైర్మన్? డాక్టర్ ప్రభాకర్ బసప్రభు కోరే బెళగావి జిల్లాకు చెందినవారు. "గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలు లేని పిల్లల కోసం గత 42 ఏళ్లుగా సేవలందిస్తున్నా. దాదాపు 320 పాఠశాలలు, కళాశాలలను స్థాపించాం. మా విద్యాసంస్థల్లో సుమారు 1.48 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు" అని ప్రభాకర్? తెలిపారు. వీటితో పాటు ఇంకా ఎన్నో కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. అయితే, తాను సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేయడంతో ప్రభాకర్? ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, భారత ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

పాకిస్థాన్ జల భద్రతకు ముప్పు వాటిల్లితే భారత్‌పై యుద్ధానికి దిగుతామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. పాకిస్థాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. అలాగే, పాక్ ఆక్రమిత కశ్మీర్?లో జరుగుతున్న ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను కూడా భారత్? తోసిపుచ్చింది. పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. దశాబ్దాలుగా అక్కడి ప్రజలను ఆర్థికంగా పాకిస్థాన్ దోపిడీ చేయడంతో పాటు, పరిపాలనాపరమైన అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని జైస్వాల్? పేర్కొన్నారు. నిరసనలను అణచివేసేందుకు నిరాయుధులైన పౌరులపై ఆయుధాలను ప్రయోగించడం, తీవ్రమైన పోలీసు దౌర్జన్యాలకు పాల్పడటం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాక్ రక్షణ మంత్రి ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అంతర్గత వైఫల్యాల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నమేనని రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు. మరోవైపు, పాకిస్థాన్ ప్రభుత్వం అక్కడి ప్రజలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేయడం వంటి చర్యలను తీవ్రంగా విమర్శించింది. అయితే, ఈ చర్యల కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ ఆరోపించారు.



### భారత్‌పై పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు

గత శనివారం పాకిస్థాన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడిందని భావిస్తే, భారత్‌తో యుద్ధానికి వెనుకాడబోమని వ్యాఖ్యానించారు. భారత్ తమ నీటి వనరులను అడ్డుకునే చర్యలను వేగవంతం చేస్తోందని నిర్ధారణ అయితే సైనిక చర్యలను కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. చెనాబ్ నదిపై నీటి ప్రవాహాన్ని భారత్ నియంత్రిస్తోందని, అలాగే, నదీ ప్రవాహాలకు సంబంధించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదని ఆరోపించారు. ఇదిలా ఉండగా, పశ్చిమాసియా పరిస్థితుల గురించి కూడా రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. "ఆంక్షలు, ఇతర ఇటీవలి పరిణామాల విషయానికి వస్తే, మేం పశ్చిమ ఆసియాకు సంబంధించిన అన్ని పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఇంధన వనరుల విషయానికొస్తే, మా విధానం జాతీయ ప్రయోజనాలకే నిర్దేశించింది. 140 కోట్ల మంది ప్రజలకు సరసమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడటమే మా బాధ్యత. ఇటీవల, అమెరికా, ఇరాన్? మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన తర్వాత హర్మూజ్? జలసంధి గుండా నౌకల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)తో కూడా సంబంధాలు బలపడ్డాయి. ఇందులో రక్షణ భాగస్వామ్యం కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవలి కాలంలో రక్షణ భాగస్వామ్యం మరింత బలోపేతం అయ్యింది" అని రణధీర్ పేర్కొన్నారు. ఇక, ఖతార్‌లోని రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలోని గ్యాస్‌క్షేత్రంలో జరిగిన పేలుడు ఘటనలో 12 మంది భారతీయులు మృతి చెందడంపై? రణధీర్ జైస్వాల్ సంతాపం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు మిగతా దేశాలకు చెందినవారు కూడా చనిపోవడం విచారకరమన్నారు. అయితే, చనిపోయిన భారతీయులను గుర్తించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, అలాగే, వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడానికి స్థానిక అధికారులతో చర్చలు జరుపుతున్నామని? పేర్కొన్నారు. మృతుల కుటుంబాలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అయితే, గాయపడ్డవారిలో ఎంతమంది భారతీయులు ఉన్నారనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఆయన చెప్పారు.

## 'డైపర్ విరాళాల కార్యక్రమం' ప్రకటించిన సీజేపీ



నీట్- యూజీ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వినూత్న కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన సీజేపీ, మంగళవారం "డైపర్ విరాళాల కార్యక్రమం" ప్రకటించింది. మంగళవారం సాయంత్రం చేపట్టనున్న 'డైపర్ ఎ డే కీప్స్ లీక్స్ అవే' ప్రచారంలో పాల్గొనాలని తమ మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. నిరసన స్థలానికి డైపర్లు తీసుకువచ్చి వాటిపై ప్రధాన్ రాజీనామా డిమాండ్‌ను రాయాలని కోరారు. "ఒక డైపర్ తీసుకురండి. దానిపై ప్రధాన్ రాజీనామా డిమాండ్‌ను రాయండి. అది విద్యాశాఖ మంత్రికి చేరేలా మేము చూసుకుంటాము." అని సీజేపీ పేర్కొంది. ఇదిలా ఉండగా, నిరసన ప్రాంతాన్ని కుదించేందుకు పోలీసులు ప్రయత్నించారని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. పేపర్ లీకుల్లో పాల్గొన్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోకుండా, విద్యార్థులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. సోమవారం రాత్రి దిల్లీ పోలీసులు బారికేడ్లను తొలగించి, నిరసన స్థలాన్ని చిన్న ప్రాంతానికి కుదించేందుకు ప్రయత్నించారని అన్నారు. కాగా, ఈ ఆరోపణలపై దిల్లీ పోలీసుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. నీట్ వివాదంతో సహా పేపర్ లీకులు, పరీక్షా అవకతవకలపై జవాబుదారీతనం కోరుతూ సీజేపీ ఆందోళనలు చేపట్టింది. ఈ క్రమంలోనే విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు నిరసన కొనసాగుతుందని ఆ పార్టీ స్పష్టం చేసింది. ఇందులో భాగంగానే శనివారం నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోంది. మంగళవారం నాటికి ఈ నిరసన నాలుగో రోజుకు చేరుకుంది. పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల స్మృతిగా నిరసన ప్రదేశంలో కొవ్వొత్తులు వెలిగించారు. ఈ నిరసనలో విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు జంతర్ మంతర్ వద్ద సీజేపీ చేపట్టిన ఆందోళనలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. ఆధార్, పాన్ కార్డుల తనిఖీ విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు దిల్లీ పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. నిరసన స్థలానికి వచ్చేవారిని ఆధార్, పాన్ కార్డులను చూపించాలని అడ్డుకుంటున్నారని దీప్కే ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన అంశమని, ప్రజలను అనవసరమైన వేధింపులకు గురిచేయకూడదని అన్నారు. గత మూడు రోజులుగా తాము ఎటువంటి ఇబ్బందులూ కలిగించకుండా శాంతియుతంగా కూర్చున్నామని గుర్తు చేశారు. నిరసనల్లో పాల్గొనేవారు నిరంతరం శాంతిభద్రతలను పాటిస్తూ పోలీసులకు సహకరిస్తున్నారని చెప్పారు. అయినా, బారికేడ్ల వద్ద ప్రజలను ఆపి గుర్తింపు పత్రాలను అడగడం ఆశ్చర్యకరమని తెలిపారు. నిరసన ప్రదేశానికి ప్రజలు తాగునీరు, ఆహారం తీసుకువస్తున్నారని దీప్కే గుర్తుచేశారు. అక్కడ ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరగనప్పుడు, నీరు తెచ్చేవారిని ఆధార్, పాన్ కార్డులు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. "ప్రజలు కేవలం నీరు, ఆహారం, ఇతర నిత్యావసరాలను మాత్రమే తీసుకువస్తున్నారు. నీరు వస్తోంది, ఆహారం వస్తోంది. చివరకు 'రాజ్మా-చావల్' కూడా తీసుకువస్తున్నారు. మాదకద్రవ్యాలు లేదా చట్టవిరుద్ధమైన వస్తువులేమీ రవాణా చేయడం లేదు కదా. కాబట్టి, ప్రజలను వారి ఆధార్, పాన్ కార్డులు అడగాల్సిన అవసరం ఏముంది?" అని దీప్కే ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఎందుకు సేకరిస్తున్నారని దీప్కే ప్రశ్నించారు. ఆధార్ కార్డుతో వ్యక్తిగత వివరాలను తెలుసుకోవచ్చని, కాబట్టి ఇది వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన అంశమన్నారు. జంతర్ మంతర్ అనేది దేశంలో ప్రజాస్వామ్యయుత నిరసనలకు వేదిక అని, అక్కడికి వెళ్లడానికి ఎటువంటి వీసా అవసరం లేదని అభిజిత్ దీప్కే అన్నారు. పౌరులకు తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే హక్కు ఉందని, దానిని గౌరవించాలని చెప్పారు.

## సైనికుల కోసం స్వదేశీ వీల్‌చైర్లు

దేశ రక్షణ కోసం సేవలందించిన సైనికుల పునరావాసానికి తోడ్పడే మరో కీలక కార్యక్రమానికి ఐఐటీ మద్రాస్ శ్రీకారం చుట్టింది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'వైడీ వన్' (ఞ ాఅవ) అల్ట్రా-లైట్ వెయిట్ వీల్‌చైర్లను దిల్లీలోని ఆర్మీ హాస్పిటల్ (రిసెర్చ్ అండ్ రిఫరల్)కు ఆదివారం అధికారికంగా అందజేసింది. ఈ కార్యక్రమం కింద మొత్తం 100 వీల్‌చైర్లను అందించనున్నారు. అందులో తొలి విడతగా 25 వీల్‌చైర్లు అందజేయగా, మిగిలిన 75 వీల్‌చైర్లను రానున్న నెలల్లో దశలవారీగా సరఫరా చేయనున్నట్లు ఐఐటీ మద్రాస్ వెల్లడించింది. ఈ వీల్‌చైర్లు సాధారణంగా ఆసుపత్రుల్లో ఉపయోగించే సంప్రదాయ వీల్‌చైర్లలా కాకుండా, వినియోగదారులు స్వయంగా నడిపించుకునేలా రూపొందించారు. దీంతో ఆ వ్యక్తులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా కదిలే అవకాశం ఉంటుంది. 'వైడీ వన్' వీల్‌చైర్లను ఐఐటీ మద్రాస్‌లోని టీటీకే సెంటర్ ఫర్ రిహాబిలిటేషన్ రీసెర్చ్ అండ్ డివైస్ డెవలప్‌మెంట్ (ఆర్2డీ2) అభివృద్ధి చేసింది. ఐఐటీ మద్రాస్ ఇంక్యుబేషన్ సంస్థ అయిన థ్రైవ్ మొబిలిటీ ఈ వీల్‌చైర్ల తయారీ బాధ్యతలు చేపట్టింది. నాణ్యతలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ, దిగుమతి చేసుకునే వీల్‌చైర్లతో పోలిస్తే తక్కువ ధరలో అందుబాటులోకి తీసుకొచ్చారు.

### ఫిసర్వ్ సీఎస్ఆర్ నిధులతో ప్రత్యేక కార్యక్రమం

ఐఐటీ మద్రాస్‌లో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌గా, థ్రైవ్ మొబిలిటీలో హెడ్ ఆఫ్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్‌గా పనిచేస్తున్న అడ్మిరల్ దీపక్ బన్సల్ (రిటైర్డ్) ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు. విద్యాసంస్థలు, పరిశ్రమలు, సైనిక వ్యవస్థల మధ్య సమన్వయం పెంచి, అత్యవసరంగా అవసరమైన వారికి స్వదేశీ సహాయక సాంకేతికతలు అందేలా కృషి చేశారు. ప్రపంచవ్యాప్తంగా చెల్లింపులు, ఆర్థిక సాంకేతిక సేవలు అందిస్తున్న ఫిసర్వ్? సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో ఈ ప్రాజెక్టు అమలవుతోంది. స్వదేశీ పరిశోధన, సామాజిక బాధ్యత, సైనికుల పునరావాస అవసరాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన కార్యక్రమంగా దీనిని భావిస్తున్నారు.

### 'పరిశోధన నుంచి ప్రజల అవసరాలకు'

ఈ సందర్భంగా ఆర్మీ హాస్పిటల్ (ఆర్అండ్ఆర్) కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అవినాశ్ దాస్ మాట్లాడుతూ, కదలిక అనేది వ్యక్తి గౌరవం, స్వాతంత్ర్యానికి మూలాధారమని అన్నారు. భారత్?లోనే రూపొందించిన ఈ వీల్?చైర్ల వల్ల కొంతమంది కుటుంబాలు స్వతంత్రంగా జీవించేందుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సహకారాన్ని తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఐఐటీ మద్రాస్ అధ్యాపకులు, ఆర్2డీ2 కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ మణీశ్ ఆనంద్ మాట్లాడుతూ, దేశీయ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి సహాయక పరికరాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. తమ పరిశోధన ప్రయోగశాలలకే పరిమితం కాకుండా దేశానికి సేవ చేసిన సైనికులకు ఉపయోగపడుతుండటం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఫిసర్వ్ సీఎస్ఆర్ మద్దతుతో ఈ కార్యక్రమాన్ని పెద్ద స్థాయిలో అమలు చేయగలుగుతున్నామని ఆయన తెలిపారు. ఫిసర్వ్ గ్లోబల్ సర్వీసెస్ అధ్యక్షుడు సచిన్ కులకర్ణి మాట్లాడుతూ, సమాజానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. భారత సాయుధ దళాల కోసం స్వదేశీ మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో ఐఐటీ మద్రాస్‌తో భాగస్వామ్యం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. థ్రైవ్ మొబిలిటీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు జస్టిన్ జెసుదాస్ మాట్లాడుతూ, భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఈ వీల్‌చైర్‌ను రూపొందించామని, ఇప్పుడు అది సాయుధ దళాల సిబ్బందికి చేరడం తమ ఉత్పత్తి లక్ష్యానికి గొప్ప గుర్తింపని చెప్పారు. ఐఐటీ మద్రాస్‌లోని టిటికె సెంటర్ ఫర్ రిహాబిలిటేషన్ రీసెర్చ్ అండ్ డివైస్ డెవలప్‌మెంట్ (ఆర్2డీ2) తక్కువ ధరలో ప్రపంచ స్థాయి సహాయక సాంకేతిక పరికరాల అభివృద్ధికి కృషి చేస్తోంది.

## మెరుపు వెనుక మురికి?

భారతదేశ పట్టణ జీవితం గత కొన్ని దశాబ్దాలలో విప్లవాత్మకంగా మారింది. ఆకాశహర్మ్యాలు నగర నింగిని తాకుతున్నాయి. ఆధునిక మాల్స్, మెట్రో రైళ్ళు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు నగరాలను కొత్త రూపుతెచ్చాయి. ఇళ్ళలో సౌకర్యాలు, జీవన నాణ్యత, విద్యా స్థాయి.. అన్నీ ముందుతరాలకంటే మెరుగుపడ్డాయి. ఈ దృశ్యమాన పురోగతిని తక్కువ చేసి చూడడం న్యాయం కాదు. నిజంగానే భారతదేశం ముందుకు సాగింది, సాగుతోంది! కానీ మెరిసే, ప్రకాశించే ఆధునికత పైపొరను కొంచెం గీరితే.. అడుగున అలనాటి అహంభావపు మట్టి ఇంకా తడిగానే ఉంటుంది. ఒక గేటెడ్ రెసిడెన్షియల్ సమాజంలో జరిగిన కొన్ని చర్చలు ఈ చేదు సత్యాన్ని సూటిగా ముఖాన కొట్టాయి. ఒక పనిమనిషి పార్ట్‌టైమ్ పని వదిలి మంచి అవకాశమున్న ఫుల్‌టైమ్ ఉద్యోగంలో చేరింది. ఇది ఎంతో సహజమైన, ప్రశంసనీయమైన నిర్ణయం. ఆమె తన జీవితాన్ని మెరుగు చేసుకోవాలని ప్రయత్నించింది. ఇందులో తప్పేముంది? కానీ ఆ అపార్ట్‌మెంట్ సమాజంలోని కొందరు నివాసుల స్పందన వేరేగా ఉంది. ఆమె నిర్ణయాన్ని నియంత్రించాలని, సమాజం ఏదో చేయాలని, పని మనుషుల రాకపోకలపై అదుపు పెట్టాలని వారు వాదించారు. అంటే ఒక స్వతంత్ర పౌరురాలు తన ఉపాధిని తానే ఎంచుకోవడం చర్చనీయమైన విషయంగా మారిందన్నమాట. ఒక మనిషి తన జీవితానికి సంబంధించిన నిర్ణయం తీసుకోవడం, అది మరొకరికి ఆమోదయోగ్యమైనప్పుడు మాత్రమే సాధ్యమవుతుందా? ఈ ఆలోచన ఎక్కడనుంచి వస్తోంది? పేరుకు ఆధునికత, మనసు మాత్రం మధ్యయుగపు మనస్తత్వం. ఇదే ఈ సంఘటన మనముందు పెట్టిన దర్పణం. అదే చర్చలో మరో సూచన వచ్చింది, పని మనుషులు అపార్ట్‌మెంట్ యజమానులతో కలిసి లిఫ్ట్‌లో ప్రయాణించకూడదని. దీన్ని ఆచరణాత్మకత అని, సౌకర్యమని సమర్థించారు. కానీ ఆ మాటల వెనక నిజంగా దాగున్న సందేశమేమిటంటే.. ప్రతిరోజూ ఆ భవనంలో పని చేసే మనిషి, అదే భవనంలో నివసించే వ్యక్తితో సమాన హోదాలో నిలబడే అర్హత లేనిదన్నది. ఇది ఏ నాగరికతకు చిహ్నం? ఏ ప్రగతికి ప్రతీక? ఈ భావాలను వ్యక్తం చేసినవారు అవిద్యావంతులు కారు, చదువుకున్నవారు. ఇది అర్థంచేసుకోవడం కష్టంగా అనిపించవచ్చు, కానీ ఇది మన సమాజపు ముఖచిత్రం.

మూడో చర్చ మరింత లోతైన వైరుధ్యాన్ని బహిరంగం చేసింది. కొందరు పని మనుషుల భర్తలకు నేర చరిత్ర ఉందని ఒక నివాసి తెలుసుకున్నారు. భద్రతపట్ల ఆందోళన సహజమైనదే. కానీ ఆ భర్తల నేరచరిత్ర వల్ల ఆ మహిళలపై అనుమానం పెట్టుకోవడం.. సాధారణంగా అంగీకరించే న్యాయసూత్రాలకు విరుద్ధం. ఒక వ్యక్తి యొక్క తప్పిదానికి అతని కుటుంబ సభ్యులు బాధ్యత వహించాలా? ఈ ప్రశ్నను మనం ఉన్నత సమాజాలకు వర్తింపజేస్తే.. పొరుగింటి వ్యక్తి ఏదైనా తప్పు చేస్తే, మన ఇంటివారిని అనుమానిస్తామా? అలా అనుమానించడాన్ని అందరూ అర్థంలేనిదని తోసిపుచ్చుతారు. కానీ అదే తర్కాన్ని పని మనిషికి వర్తింపజేయడానికి మనం సిద్ధంగా ఉంటాం. ఇక్కడ తేడా ఏమిటంటే -ఆర్థిక స్తోమత, సామాజిక హోదా! హోదా ఉన్నవారికి వ్యక్తిగత న్యాయం వర్తిస్తుంది. హోదా లేనివారికి సామూహిక అనుమానం వర్తిస్తుంది. ఈ రెండు కొలమానాలు ఒకే సమాజంలో అమలవుతున్నాయంటే, మనం ఏ ప్రగతి గురించి మాట్లాడుతున్నాం? మనం నిత్యం చెప్పుకుంటాం.. ప్రతి వ్యక్తినీ వారి సొంత చేష్టల ప్రాతిపదికన మాత్రమే అంచనా వేయాలని. కానీ ఆ సూత్రం సామాజిక, ఆర్థిక సరిహద్దులు దాటగానే అదృశ్యమైపోతుంది. ఇది చైతన్యం లేని వివక్ష. బహిరంగంగా కనిపించే వివక్షకంటే చాలా ప్రమాదకరమైనది. ఎందుకంటే బహిరంగ వివక్షను సమాజం ఏదోక రూపంలో ప్రశ్నిస్తుంది, ఎదిరిస్తుంది. కానీ సూక్ష్మరూపంలో, అంచనాల్లో, ధోరణిల్లో, మాటలమధ్య అర్థాల్లో దాగున్న వివక్షను పట్టుకోవడం కష్టం. అది నిశ్శబ్దంగా, నిరాఘాటంగా కొనసాగుతుంది. గేటెడ్ కమ్యూనిటీ గోడలు ఆర్థిక అంతరాలను దాచగలవు, కానీ మనసుల్లో పేరుకున్న పూర్వాగ్రహాలను కాదు. విద్య వివక్షను తొలగించగలదని మనం నమ్ముతాం. కానీ అది నిజం కాదని ఈ సంఘటనలు చెప్తున్నాయి. విద్య మనకు పదాలు నేర్పుతుంది, సమానత్వం గురించి మాట్లాడటానికి. కానీ ఆ పదాలు చేతలుగా మారాలంటే, మనసు లోతుల్లో ఉన్న అహంభావపు పొరలను తీసివేయాల్సి ఉంటుంది. అది జరగకపోతే.. చదువు వివక్షకు మరింత మెరుగైన వేషాలు వేస్తుందంతే.

## సంపాదకీయం

నిజమైన అభివృద్ధి అంటే ఏమిటి? ఇది ఈనాటి సమాజం తనకు తానే వేసుకోవాల్సిన ప్రశ్న. మౌలిక సదుపాయాలు నిర్మించడం అభివృద్ధి అవుతుంది. ఆదాయాలు పెరగడం అభివృద్ధి అవుతుంది. కానీ మనిషిని మనిషిగా చూసే సంస్కారం పెరగడమే నిజమైన అభివృద్ధి. ఆ సంస్కారం లేకపోతే, ఎంత ఎత్తైన భవనాలు నిర్మించినా.. నాగరికతకు సాక్ష్యాలు కావు, వైభవానికి సమాధులు మాత్రమే అవుతాయి. మనం వృత్తిపరమైన జీవితంలో గౌరవాన్ని కోరుకుంటాం. మనకు వ్యతిరేకంగా వివక్ష జరిగినప్పుడు మనం గళమెత్తుతాం. సమాన అవకాశాలు, న్యాయమైన హోదా కోసం పోరాడతాం. కానీ అదే సూత్రాలను మన జీవితాల్లో సేవ రూపంలో అడుగుపెట్టిన వారికి వర్తింపజేయడానికి వెనకాడతాం. ఇదొక విచిత్రమైన, బాధాకరమైన వైరుధ్యం. మన హక్కులపట్ల మనకున్న చైతన్యం, ఇతరుల హక్కుల విషయంలో మొద్దుబారిపోతుంది. పనిమనిషి మంచి అవకాశం కోసం వెళ్ళడం ఆమె హక్కు.. అది చర్చనీయాంశం కాదు. ఆమె భర్త చేసిన తప్పిదానికి ఆమె జవాబుదారు కాదు, ఇది ప్రాథమిక న్యాయం. ఆమె అందరూ వాడే లిఫ్ట్ వాడటంలో తప్పేమీ లేదు, ఇది మౌలిక గౌరవం. ఇవి అసాధారణమైన డిమాండ్లు కావు. ఇవి ప్రతి మనిషికీ దక్కాల్సిన కనీస హక్కులు. ఆధునిక నగరాలు వేర్వేరు నేపథ్యాల మనుషులను ఒకేచోటికి తీసుకొస్తున్నాయి. ఒకే గేట్ లోపలికి వస్తున్నారు, ఒకే సమాజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కానీ శారీరక దూరం తగ్గినా, సామాజిక దూరం తగ్గలేదు. ఒకే చిరునామాలో నివసిస్తూ పూర్తిగా వేర్వేరు ప్రపంచాల్లో జీవిస్తున్నారు. పురోగతిని కేవలం పెరిగిన ఆదాయంతో, వృత్తిపరమైన విజయంతో కొలవకూడదు. సమాజం సాంప్రదాయకంగా అదృశ్య సరిహద్దుల అవతల నెట్టిన వారి మానవత్వాన్ని గుర్తించే సంసిద్ధతను బట్టి కూడా కొలవాలి. ఆధునిక భవనాలు మనుషులను దగ్గరికి తీసుకొస్తాయి. కానీ నిజమైన సమాజాన్ని, సమానతను నిర్మించేది పరస్పర గౌరవమే. లేకపోతే ఒకే చిరునామాలో నివసించే పరాయివారిగా మిగిలిపోతాం.. అందమైన గోడల మధ్య, అగాధమైన అంతరాలతో!!



## ఎంత పంచినా.. తరగనిదే ప్రేమ

ప్రపంచం రోజురోజుకూ యాంత్రికంగా మారిపోతోంది. మనుషుల మధ్య అపనమ్మకాల గోడలు పెరుగుతున్నాయి. ఒకరినొకరు అర్థం చేసుకునే ఓపిక, కరుణ కరువవుతున్నాయి. ఇలాంటి తరుణంలో.. అమెరికాకు చెందిన శతాబ్దపు అరుదైన సంగీత సృజనకారుడు స్టీవీ వండర్ చెప్పిన ఒక చిన్న మాట, కోట్లాది హృదయాలను కదిలిస్తోంది. "ఎదుటివారిని నీ గుండెలనిండా ప్రేమించు.. నీ మనసు అంతకంటే విశాలమైనదైతే.. ఈ లోకంలోని అందరినీ ప్రేమించు" అంటూ ఆయన పిలుపునిచ్చారు. ఇది సూక్తి కాదు, నేటి కల్లోల సమాజానికి సంజీవని. ప్రేమ అనేది కేవలం అనుభూతి మాత్రమే కాదు, నిత్య జీవితంలో మనం ఎంచుకునే క్రియాశీలక మార్గం. ఈ సందేశం మొదట ఒక వ్యక్తితో, ఒక చిన్న సంరక్షణ చర్యతో ప్రారంభమై, తర్వాత సమాజం వైపు విస్తరించింది. మనసు లేదా హృదయం అనగానే మనకు కేవలం బాధ, సంతోషం, కోరికలులాంటి భావోద్వేగాలే గుర్తొస్తాయి. కానీ, స్టీవీ వండర్ దృష్టిలో హృదయానికి ఒక ప్రత్యేకమైన బాధ్యత ఉంది. అది ఇతరులపట్ల మనం ఎలా ప్రవర్తిస్తున్నామనే అంశాన్ని మార్గనిర్దేశం చేస్తుంది. ప్రేమ అనేది కేవలం హృదయంలో దాచుకునే వస్తువు కాదు.. అది ఎదుటివారికి పంచాల్సిన అమృత భాండం. మనసును కేవలం స్వార్థంతోనో, భయంతోనో మూసి ఉంచకుండా.. తెరచి ఉంచడమే జీవిత పరమార్థం. ప్రేమను ఒక ఆలోచనలా దాచిపెట్టకుండా, మరొకరిపై సంరక్షణగా మార్చడమే ఈ సందేశంలోని అంతరార్థం. ఒక వ్యక్తిని ప్రేమించడం గొప్ప విషయమే, కానీ ఆ ప్రేమను సమాజం వైపు విస్తరించడంవల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయి. ఇది వ్యక్తిగత అనురాగాన్ని సామాజిక కరుణగా మారుస్తుంది.

ప్రపంచాన్ని మార్చడం, సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. కానీ, మన పక్కనున్న ఒక్క వ్యక్తిని మనస్ఫూర్తిగా ప్రేమించడం, ఆదరించడం మన చేతుల్లోనే ఉంటుంది. అందుకే "మొదట ఒక్కరిని ప్రేమించు" అంటారు వండర్. అది తల్లిదండ్రులు కావచ్చు, తోడబుట్టినవారు, స్నేహితులు, జీవిత భాగస్వామి లేదా కష్టాల్లో ఉండి సాయం కోరే అపరిచితుడు కావచ్చు. ఆ ఒక్కరితో మొదలైన కరుణ.. క్రమంగా విస్తరిస్తూ విశ్వజనీనమైన ప్రేమగా మారుతుంది. మనల్ని మనం దాటుకుని, మనకు నచ్చిన పరిధులను దాటుకుని ఇతరుల గురించి ఆలోచించడమే నిజమైన మానసిక పరిణతి. వండర్ అందించిన చిన్న సందేశంలో లోతైన ఐదు జీవిత పాఠాలు దాగున్నాయి.

ప్రేమ ఒక క్రియాశీలక రూపం: ప్రేమంటే కేవలం అనుభూతి చెందడం కాదు.. ఓర్పు, క్షమాగుణం, ఉదారతతో కూడిన బాధ్యతను చేతల్లో చూపించడం.

చిన్న అడుగుతోనే ప్రయాణం: జగత్తును మార్చాలనే పెద్ద ఆశలకంటే, ఒకరి జీవితంలో వెలుగు నింపడం నిజమైన ఆరంభం.

విశాల హృదయమే కరుణకు నిలయం: స్వార్థపు గడప దాటి, ఇతరుల కష్టాన్ని మన కష్టంగా భావించడమే ఉన్నతమైన సంస్కారం.

వివక్ష లేని ఆదరణ: మనలాంటి వారిని, మనకు నచ్చిన వారిని ప్రేమించడం సులభం. కానీ అపరిచితులను, మనల్ని విమర్శించే వారిని కూడా మానవత్వంతో చూడటమే అసలైన సవాలు.

ప్రేమనే ఒక గొప్ప చికిత్స: ఒక చిన్న ఓదార్పు మాట, ఓపికతో కూడిన స్పందన.. సమాజంలోని ఎన్నో గాయాలను మాయం చేయగలవు.

# వానలు.. వెనకడుగు!


వానల కోసం ఎదురు చూస్తోన్న దేశానికి - వానలే వస్తే సరిపోదు. సకాలంలో రావాలి, సమృద్ధిగా పడాలి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు అటూ ఇటుగా కేరళను చేరుకున్నాయే తప్ప, ఇప్పటివరకూ అవి చేయాల్సిన పని మొదలుపెట్టలేదు. జూన్ మధ్యనాటికే దేశవ్యాప్తంగా 38 శాతం వర్షపాత లోటు నమోదైంది. మధ్య భారతంలో అది 62 శాతానికి చేరింది. ఎల్ నినో నీడలో అడుగుపెట్టిన ఈ సీజన్, వ్యవసాయాన్ని మాత్రమే కాదు, ఆహార ధరలను, గ్రామీణ డిమాండ్‌ను, ద్రవ్యోల్బణ అంచనాలను, రిజర్వ్ బ్యాంకు వడ్డీరేటు లెక్కలను సైతం తారుమారు చేసే సత్తా ఉందన్న అంచనాలున్నాయి. జలాశయాల నిల్వలు ఊరట కలిగిస్తున్నా, అవి వేచి చూసే అస్త్రాలు కాదు, ముందే రంగంలోకి దిగాల్సిన అవసరమైన ఆయుధాలు. ప్రభుత్వాలు ఖరీఫ్ వైఫల్యం తర్వాత స్పందించకుండా, ఇప్పుడే సంసిద్ధం కావాలి. ప్రభుత్వ పనితీరుపై వచ్చే ఆరు వారాలే -అసలైన తీర్పు చెబుతాయి.



భారతదేశం ప్రతి ఏటా జూన్ రాకకోసం ఆశగా ఎదురుచూస్తుంది. కారణం -దేశ వ్యవసాయం, ఆహార భద్రత, గ్రామీణ జీవనం అన్నీ నైరుతి రుతుపవనాలపై ఆధారపడి ఉంటాయి. అయితే ఈ ఏడాది ఆ ఆశలకు తొలినాళ్ళలోనే గండిపడింది. జూన్ 4న నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి, సాధారణ తేదీకంటే మూడు రోజులు ఆలస్యంగా. మొదట్లో అడుగడుగూ ముందుకు సాగిన రుతుపవనాలు కొద్ది కాలానికే బద్ధకంగా ఆగిపోయాయి. జూన్ మధ్యనాటికి దేశవ్యాప్తంగా 38 శాతం వర్షపాత లోటు నమోదైంది. వర్షాధార వ్యవసాయానికి పెట్టింది పేరైన మధ్య భారతంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. అక్కడ లోటు ఏకంగా 62 శాతానికి చేరుకుందని అంచనా. భారత వాతావరణ శాఖ ఇప్పటికే తన అంచనాలను తగ్గించుకుంది. దీర్ఘకాలిక సగటులో కేవలం 90 శాతం మాత్రమే వర్షపాతం నమోదవుతుందని, మొత్తం సీజన్‌లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం 60 శాతం ఉంటుందని హెచ్చరించింది. ఎల్ నినో ప్రభావం తీవ్రం కావడం, హిందూ మహాసముద్ర ద్విధ్రువం తటస్థంగా ఉండటం, సొమాలీ జెట్ స్ట్రీమ్ బలహీనపడటం, బంగాళాఖాతంపై సంవహనం మందగించడం, పసిఫిక్ తుఫాను అవశేషాల నుండి ఎటువంటి తోడ్పాటు లభించకపోవడం -ఇవన్నీ కలిసికట్టుగా వానల వెనకడుగుకు కారణాలు. ప్రకృతి లెక్కలు తేల్చే ముందే మానవ జీవితాల్లో అంకెలు తారుమారవుతున్నాయి.

సేద్యం.. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. దేశ శ్రామిక శక్తిలో దాదాపు సగంమంది సాగుపైనే జీవనం సాగిస్తున్నారు. స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయానిది సుమారు 15 శాతం వాటా. అంతే కాదు -పంట సాగు భూమిలో సగానికి పైగా అంటే 50 శాతానికిపైగా వర్షపాతంపై ఆధారపడి నడుస్తోంది. కనుక బలహీనమైన లేదా ఆలస్యమైన రుతుపవనాలు కేవలం పంటలను దెబ్బతీయవు. వేతనాలను కుదించి, మండీలలో వ్యాపారం మందగించి, కోట్లాది గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్తోమతను దెబ్బతీస్తాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పప్పుధాన్యాలు, పత్తి సాగు గతేడాది కంటే వెనకబడింది. ఈ నిరాశాజనక ధోరణి జూలై వరకూ కొనసాగితే వరి, సోయాబీన్, నూనె గింజలు, మొక్కజొన్న వంటి కీలక పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. వినియోగదారుల ధరల సూచీ బాస్కెట్‌లో ఆహారం, పానీయాల వాటా దాదాపు 37 శాతం. ఎల్ నినో సంవత్సరాల్లో ఆహార ద్రవ్యోల్బణం సాధారణ సంవత్సరాలతో పోలిస్తే సగటున 1.7 శాతం అదనంగా పెరిగిన చరిత్ర ఉంది. దీర్ఘకాలిక సగటుతో పోలిస్తే వర్షపాతం ఒక శాతం తగ్గినప్పుడు, వ్యవసాయ విలువ వృద్ధి 0.4 శాతం మేరకు తగ్గినట్టు గతంలో రుజువైంది. ఈ గణాంకాలు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీరేటు నిర్ణయాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. కూరగాయల ధరల్లో స్వల్పకాలిక హెచ్చుతగ్గులను చూసి చలించకపోవచ్చు -కానీ సీజన్ మొత్తం లోటు కొనసాగితే ద్రవ్యోల్బణ అంచనాలు కఠినంగా మారి, వడ్డీరేటు కోత అవకాశాలు దూరమవుతాయి. ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, నిత్యావసర వస్తు మార్కెట్లు రబీ పంట మిగులుపై ఆధారపడి ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో బాగా నడిచాయి. కానీ ఖరీఫ్ వైఫల్యం సంభవిస్తే రెండో అర్ధభాగంలో గ్రామీణ డిమాండ్ పడిపోవడం తథ్యం. రూపాయి విలువ పతనం, విదేశీ వాణిజ్య లోటు విస్తరణ ఇప్పటికే మార్కెట్లలో లెక్కల్లోకి వస్తున్నాయి. ఒక్క వర్షం తక్కువైతే ఎంత మంది జీవితాలు తలకిందులవుతాయో అనే అంచనా మనసును వేదనపెట్టకమానదు.

అయినప్పటికీ భారతదేశం పూర్తిగా నిరాధారమైన స్థితిలో లేదు. కొన్ని ప్రోత్సాహకర కారకాలున్నాయి. దేశంలోని ప్రధాన జలాశయాలు పదేళ్ల సగటుకంటే చాలా మెరుగైన స్థాయిలో నీటిని నిల్వ చేసుకున్నాయి. సాగునీటి వ్యవస్థ కవరేజ్ కూడా గత దశాబ్దంలో 50 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కానీ ఈ వనరులు అవసరమైతే పని చేస్తాయని నమ్మి ఊరుకోవడం చాలదు. వాటిని సమర్థంగా వినియోగించే ముందస్తు ప్రణాళిక ఇప్పుడే అవసరం. జలాశయాల నుండి నీటిని క్రమబద్ధంగా, పర్యవేక్షిస్తూ విడుదల చేయాలి. ఆలస్యంగా విత్తనాలు వేసుకునే వ్యవసాయదారుల కోసం స్వల్పకాలిక, కరవు-నిరోధక వంగడాలను వేగంగా అందుబాటులోకి తేవాలి. పంట బీమా పరిహారాన్ని కేవలం కాగితాలపై అందుబాటులో ఉంచడం సరికాదు. దావాల పరిష్కారాన్ని వేగవంతం చేసి, రైతుల చేతికి సకాలంలో నష్టపరిహారం చేర్చాలి. ప్రపంచవ్యాప్త సరఫరా అంతరాయాల వల్ల ఒత్తిడికి లోనైన డీజిల్, ఎరువుల సరఫరా వ్యవస్థలు నిరాటంకంగా కొనసాగేలా చూసుకోవాలి. ముఖ్యంగా 300కు పైగా జిల్లాలు ప్రమాద నిఘాలో ఉన్న నేపథ్యంలో, ఆ జిల్లాల్లో ఒకే మూసలో తయారు చేసిన సలహాలు కాకుండా నిధులతో కూడిన, జిల్లాకు ప్రత్యేకమైన పంట ప్రణాళికలు అమలులో ఉండాలి. వర్షపాత అంచనా సాంకేతికత బాగా అభివృద్ధి చెందింది. కానీ తక్కువ వర్షానికి భారతదేశం గురయ్యే దుర్బలత్వం ఇంకా తగ్గలేదు. ముందే అప్రమత్తమై సంసిద్ధమైతేనే రైతన్న నష్టాన్ని తగ్గించవచ్చు, ఆర్థిక వ్యవస్థను కాపాడవచ్చు. వచ్చే ఆరు వారాల వర్షపాతమే ఈ సీజన్‌పై తీర్పు చెబుతుంది. అలాంటి పరిస్థితిలో.. విధాన ప్రకటనలు కాదు, చర్యలు మాత్రమే దేశాన్ని కాపాడతాయి!! ■




మీకు ఆదాయం వచ్చినప్పుడు మరింత ఎక్కువగా సంపాదించేలా మిమ్మల్ని ప్రోత్సహించే వాటి పైనే తొలి ప్రాధాన్యతగా పెట్టుబడి పెట్టండి. మీ నైపుణ్యాలను పెంచే ఒక కొత్త కోర్సు, మెరుగైన ల్యాప్టాప్, మీ రంగానికి సంబంధించిన మంచి పుస్తకం లేదా మీ సమయాన్ని ఆదా చేసే సాధనాల వంటి వాటికి ఖర్చు చేయండి. అవి మీ సామర్థ్యాన్ని పెంచి, భవిష్యత్తులో మీ సంపాదనను మరింత పెంచుతాయి. గుర్తుంచుకోండి -మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోవడంలో పెట్టే ప్రతి రూపాయి, రేపటి విజయానికి వేసే పునాది రాయి. ఇతరులు వినోదంపై వెచ్చించే సమయంలో మీరు నేర్చుకుంటే, అదే మీకు పోటీలో ముందంజ ఇస్తుంది. మీ మెదడే మీ అతిపెద్ద ఆస్తి. దానిపై పెట్టుబడి ఎప్పటికీ వృథా కాదు.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## మాటమీద.. 'నిలబడే ఉన్నాడు'!



భారతదేశంలో ఒక అద్భుతమైన సాధువు గురించి ప్రపంచం నోరు వెళ్ళబెట్టింది. రాజస్థాన్‌కు చెందిన దౌలత్ గిరి జీ మహారాజ్ అనే సన్యాసి -12 సంవత్సరాలు కూర్చోను, పడుకోను అని శపథం చేశాడు. ఇప్పటికే ఐదేళ్లు నిలబడే ఉన్నారు! 'ఖరేశ్వరి' అనే సంప్రదాయానికి చెందిన ఈ సాధువు, ఆత్మశుద్ధి కోసం ఈ తపస్సు చేస్తున్నారు. నిద్రపోయేటప్పుడు కూడా తాళ్ళు, హార్నెస్‌లతో నిలబడే ఉంటారు. దీర్ఘకాలపు నిలబడటం వల్ల కాళ్ళు వాచి, నల్లబడ్డాయి. వైద్యులు ప్రమాదమని హెచ్చరిస్తున్నా ఆయన చలించడం లేదు. తపస్సు పూర్తయ్యే వరకూ నిలబడే ఉంటానని చెప్తున్నాడు సాధువు!

# మరో టీ20 లీగ్ సంబరం..
# టీమిండియా స్టార్లు రెడీ!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రవేశపెట్టిన తర్వాత భారత్‌లో టీ20 ఫార్మాట్‌కు ఆదరణ మరింతగా పెరిగింది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాలు స్థానికంగా టీ20 లీగ్‌లు నిర్వహిస్తూ దేశీ ఆటగాళ్లకు చక్కటి వేదిక కల్పిస్తున్నాయి. ఇప్పటికే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, బెంగాల్ టీ20 లీగ్‌లు నిర్వహిస్తుండగా.. ఇటీవలే తెలంగాణ కూడా ఈ జాబితాలోకి చేరింది.

**మరో టీ20 లీగ్ సంబరం**

టీజీ20 పేరిట హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. జూన్ 21న మొదలైన ఈ లీగ్ జూలై 12న ఫైనల్‌తో ముగియనుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) షెడ్యూల్ విడుదలైంది. డీపీఎల్ మూడో ఎడిషన్‌ను జూలై 31 నుంచి ఆగష్టు 30 మధ్య నిర్వహించనున్నట్లు ఢిల్లీ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. ఈసారి కూడా టీమిండియా స్టార్లు ఈ లీగ్‌లో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు.

**టీమిండియా స్టార్లు సిద్ధం**

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్‌తో పాటు.. హర్షిత్ రాణా డీపీఎల్‌లో భాగం కానున్నాడు. వీరితో పాటు టీమిండియా వెటరన్ పేసర్లు ఇషాంత్ శర్మ, నవదీప్ సైనీ



కూడా లీగ్ ఆడనున్నారు. ఇక ఐపీఎల్ స్టార్లు నితీశ్ రాణా, ఆయుశ్ బదోని, ప్రియాన్ష్ ఆర్య, సూయశ్ శర్మ, దిగ్వేశ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్, యశ్ ధుల్, అనూజ్ రావత్, సిమర్జీత్ సింగ్, హిమ్మత్ సింగ్, హృతిక్ షోకీన్, సార్థక్ రంజన్ తదితరులు డీపీఎల్ బరిలో దిగనున్నారు. అనుభవజ్ఞులైన, యువ ప్లేయర్లతో సమతూకం చేసుకుంటూ ఫ్రాంఛైజీలు తమ జట్లను తయారుచేసుకున్నాయి.

**మహిళల లీగ్ కూడా..**

ఇక మహిళల డీపీఎల్‌ను ఈసారీ ఆటంకాలు లేకుండా కొనసాగించనున్నారు. శ్వేతా సెహ్రావత్, ప్రియా పునియా, సోని యాదవ్, ఆయుశి సోని తదితరులు ఇందులో భాగం కానున్నారు. వీరితో పాటు రైజింగ్ స్టార్లు తనీషా సింగ్, నజ్మా, మోనికా, పూర్వా సివాచ్ కూడా లీగ్లో ఆడనున్నారు.

కాగా పురుషుల డీపీఎల్‌లో గతేడాది.. నితీశ్ రాణా సారథ్యంలో వెస్ట్ ఢిల్లీ లయన్స్ విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో శ్వేతా సెహ్రావత్ కెప్టెన్సీలో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ చాంపియన్‌గా అవతరించింది.

**డీపీఎల్-2026లో పాల్గొనే పురుష జట్లు**

సెంట్రల్ ఢిల్లీ కింగ్స్, ఈస్ట్ ఢిల్లీ రైడర్స్, న్యూ ఢిల్లీ టైగర్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్, ఔటర్ ఢిల్లీ వారియర్స్, పురానీ ఢిల్లీ 6, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్.

**మహిళల జట్లు**

సెంట్రల్ కింగ్స్ వుమెన్, ఈస్ట్ ఢిల్లీ రైడర్స్ వుమెన్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ వుమెన్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్ వుమెన్.

## పదిహేనేళ్లు మాతోనే ఉంటాడు!..
## రెండేళ్లకే వదిలేశారుగా



ఊహాగానాలే నిజమయ్యాయి. లక్నో సూపర్ జెయింట్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌ను వదులుకుంది. ఈ వికెట్ కీపర్ బ్యాటర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్‌కి ట్రేడ్ చేసి బదులుగా.. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. కాగా ఐపీఎల్-2025 మెగా వేలంలో భాగంగా లక్నో పంత్ కోసం ఇతర ఫ్రాంఛైజీలతో పోటీపడ్డ సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్కడా తగ్గకుండా ధరను పెంచుకుంటూ పోయిన లక్నో.. ఏకంగా రూ. 27 కోట్లకు పంత్‌ను సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా అతడు నిలిచాడు. ఇక పంత్‌ను తమ జట్టు కెప్టెన్‌గా నియమించిన లక్నోకు రెండు సీజన్లలో తీవ్రమైన నిరాశే మిగిలింది. గతేడాది పంత్ కెప్టెన్సీలో పద్నాలుగు ఆరు మ్యాచ్‌లే గెలిచిన లక్నో.. ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. వ్యక్తిగతంగా పంత్ 14 మ్యాచ్‌లలో కలిపి కేవలం 269 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక ఈ ఏడాది 13 ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 312 పరుగులు చేసిన పంత్... జట్టును అట్టడుగున పదో స్థానంలో నిలిపాడు. అతడి సారథ్యంలో లక్నో పద్నాలుగింట కేవలం నాలుగు మ్యాచ్‌లే గెలిచి చెత్త ప్రదర్శన నమోదు చేశాడు. ఈ నేపథ్యంలో పంత్‌ను రూ. 15 కోట్లకు లక్నో ట్రేడ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు యజమాని సంజీవ్ గోయెంకా గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "పంత్ లక్నోకు దాదాపు పదిహేనేళ్ల పాటు ఆడతాడు. ఈ ప్రయాణంలో కనీసం నాలుగు నుంచి ఆరు ఐపీఎల్ టైటిళ్లు సాధిస్తాడు. ముంబై, చెన్నై జట్లను విజయవంతమైన జట్లుగా ప్రజలు చూస్తారు. మహీ (ధోని), రోహిత్ శర్మ ఈ రెండు జట్లను ఉన్నత శిఖరాలకు చేర్చారు. పదేళ్ల తర్వాత మహీ, రోహిత్ తర్వాత రిషభ్ పేరునే అందరూ చెప్తారు. నా మాటలు రాసిపెట్టుకోండి" అంటూ సంజీవ్ గోయెంకా పంత్‌ను ఆకాశానికెత్తాడు.

## స్పోర్ట్స్

## టెస్టు కెప్టెన్సీకి టైమొచ్చింది..
## స్వదేశంలో ఎంగరవాకు తొలి పరీక్ష..!




జింబాబ్వేకు వన్డేల్లో సారథ్యం వహిస్తున్న రిచర్డ్ ఎంగరవా టెస్టుల్లోనూ జట్టును నడిపించనున్నాడు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో ఏకైక టెస్టుకోసం స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు ఎంగరవాను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడికిదే తొలి పరీక్ష. స్వదేశంలో జూన్ 28న మొదలయ్యే ఈ మ్యాచ్‌తో జట్టును గెలుపు దిశగా నడిపించేందుకు సిద్ధమవుతున్నాడీ పొడగరి పేసర్. ఏకైక టెస్టుకోసం ఎంపిక చేసిన 15మంది బృందంలో స్టార్ ఆల్‌రౌండర్ సికిందర్ రజాకు చోటు దక్కలేదు. ఇంగ్లండ్ వేదికగా జరిగే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు రజా కట్టుబడి ఉండడంతో అతడిని పక్కన పెట్టేశారు. నిరుడు ఏప్రిల్ -- మే నెలలో జింబాబ్వే, బంగ్లాదేశ్ రెండు టెస్ట్‌ల్లో తలపడ్డాయి. తొలి మ్యాచ్‌లో జింబాబ్వే మూడు వికెట్ల విజయం సాధించింది. కానీ, రెండో మ్యాచ్‌లో గెలుపొందిన బంగ్లా సిరీస్‌ను సమం చేసి పరువు కాపాడుకుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఇరుజట్లు ఏకైక టెస్టులో విజయంపై కన్నేశాయి. జూన్ 28న హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో మ్యాచ్ జరుగనుంది. జింబాబ్వే స్క్వాడ్ : రిచర్డ్ ఎంగరవా(కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, తనకా చివంగా, గ్రేమీ క్రెమర్, క్రేగ్ ఎర్విన్, బ్రాడ్ ఎవాన్స్, ఇన్నోసెంట్ కైయా, రాయ్ కైయా, వెస్లీ మధెవెరె, తడివనషె మరుమని, బ్లెస్సింగ్ ముజరబని, న్యూమాన్ న్యామ్‌హురి, బ్రెండన్ టేలర్, తఫద్జ్వ త్సిగా.

# వెంకటేష్ డబుల్ ధమాకా..100 రోజుల్లో 2 సినిమాలు!

విక్టరీ వెంకటేష్ రూటే సపరేట్ ఎలాంటి హడావుడి, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా బాక్సాఫీస్ హిట్లు కొట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లు అందుకుని ఫుల్ ఫామ్‌లో ఉన్న వెంకీ.. ఇప్పుడు తన అభిమానులకు సరికొత్త డబుల్ ట్రీట్ ఇవ్వడానికి రెడీ అయ్యారు. కేవలం 100 రోజుల గ్యాప్‌లోనే రెండు భారీ సినిమాలతో థియేటర్లలో సందడి చేస్తూ బాక్సాఫీస్ వద్ద డబుల్ ధమాకా సృష్టించబోతున్నారు. ఆ వివరాలు చూద్దాం..

**దసరా బరిలో ఆదర్శ కుటుంబం:**

వెంకటేష్ సోలో హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఆదర్శ కుటుంబం' ఒకటి. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. భారీ తారాగణం, ప్యూర్ ఫ్యామిలీ ఎమోషన్స్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న దసరా మరియు గాంధీ జయంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. త్రివిక్రమ్ మార్క్ డైలాగులు, వెంకీ టైమింగ్ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానున్నాయి.






**సంక్రాంతి విందుగా 'వెంకీ – అనిల్' 5వ చిత్రం:**

'ఆదర్శ కుటుంబం' విడుదలైన సరిగ్గా 100 రోజుల గ్యాప్‌తో వెంకటేష్ మరో భారీ సినిమాతో జనం ముందుకు రానున్నారు. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో గురువారమే ఘనంగా ప్రారంభ మైన ఈ చిత్రం 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఎఫ్2, ఎఫ్3 లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న ఐదో సినిమా ఇది. ఈసారి నందమూరి కళ్యాణ్ రామ్ కూడా తోడవడంతో థియేటర్లలో నవ్వుల పండగ గ్యారెంటీ అనిపిస్తోంది.

**వంద రోజుల్లో 2 మూవీస్ :**

అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో కీర్తి సురేష్, కృతిశెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీ కి జీవీ మ్యూజిక్ అందిస్తున్నాడు సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఇక వెంకటేష్ నటించిన మూడు సినిమాలు ఒకే ఏడాదిలో విడుదల కావడం, అందులో రెండు సినిమాలు కేవలం వంద రోజుల గ్యాప్‌లో రావడం ప్రత్యేకం.వెంకటేష్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు వస్తుండటంతో అటు ఫ్యాన్స్, ఇటు టాలీవుడ్ థియేటర్ల యజమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇక త్రివిక్రమ్ క్లాస్ ఫ్యామిలీ ఎమోషన్స్, అనిల్ రావిపూడి ఊరమాస్ కామెడీ మార్క్.. ఈ రెండూ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తాయో చూడాలి. ఇక ఫుల్ ఫామ్ లో ఉన్న వెంకటేష్, రాబోయే దసరా, సంక్రాంతి సీజన్లను తన సినిమాలతో ఎలా రూల్ చేస్తారో చూడాలి.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com